


నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

సోమవారం 05 జనవరి 2026

పేజీలు - 08


**ఉనికి లేకపోతే ఊడ్చేయడమే**

**పట్టా,డి పట్టా భూములపై అక్రమార్కుల దృష్టి**

**కబ్జా చేసేందుకు నకిలీ పత్రాల తయారీ కి యత్నం**

**వేముల మండలంలో భూ దోపిడికి తీవ్ర ప్రయత్నాలు**

**కబ్జా దారులకు  అధికారుల అండదండలు అంటూ జోరుగా ఆరోపణలు**

**కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** గతంలో ఏదైనా మాయ చేయాలంటే చూ మంతర్ అనేవాళ్ళు. కానీ భూములు కాల్ చేయాలంటే ఇప్పుడు అనేకమంది కబ్జాదారులు భూమంతర్ అంటున్నారు.కత్తి కంటే కాలం గొప్పది అనేది నిజం. అయితే ఆ కలం ను అడ్డగోలుగా ఉపయోగిస్తే తిమ్మిని బమ్మిని చేసే అవకాశం తో పాటు అనేక అవకతవకలకు అవకాశం ఉంటుంది. కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో వేంపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలోకి వచ్చే కొన్ని మండలాలలో భూములకు సంబంధించి యజమానులు లేకపోతే వాటికి తమ సంతకాలతో నకిలీలను ఎలా పుట్టించవచ్చో కొంతమంది అక్రమార్కులను చూసి నేర్చుకోవచ్చని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగావేముల మండలంలో  యజమానుల ఉనికి లేని పట్టా,డి పట్టా భూమిని కబ్జా చేసేందుకు సాగుతున్న ప్రయత్నాలు తీవ్ర కలకలం రేపుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వేముల మండలంకి చెందిన కొంతమంది తమ తెలివిని ఉపయోగించి యాజమానుల ఆచూకీ లేని భూములకు తామే వారసులం అనేలా రికార్డులు సృష్టిస్తూ రికార్డు బ్రేకింగ్ కు అధికారులు కూడా పుష్కలంగా అండ దండలు అందించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనే ఆరోపణల మధ్య ఇంకా కబ్జా కు అడ్డేవరు అనేలా పరిస్థితి తయారైంది. ఈ వ్యవహారానికి సంబంధించి కొందరు అధికారులు పూర్తి సహకారం అందిస్తుండడంతో ఇప్పటికే కదిరి ప్రాంతానికి చెందిన కొంతమంది వ్యక్తులు, స్థానిక కబ్జాలో ప్రతిభ ఉన్న వారి సహకారంతో పట్టా,డి పట్టా భూమిపై అక్రమంగా హక్కులు సాధించేందుకు ముందుకు సాగుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ కబ్జా యత్నంలో స్థానిక రెవెన్యూ అధికారుల పాత్ర కూడా ఉందన్న అనుమానాలు బలపడుతున్నాయి.ఈ రెవెన్యూ అధికారులు పలుమార్లు గుట్టు చప్పుడు కాకుండా ఒక చోట పకడ్బంది గా కలుస్తూ రెవెన్యూ భూములు కాసేసేందుకు పట్టా భూమి,అలాగే డి పట్టాలకు గండి కొట్టడానికి రాచబాట వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నకిలీ మాయాజాలంతో ..మిగతా 2పేజీలో

# అభివృద్ధిలో "దూకూడు"




**అనుకున్నది సాధించే విషయంలో కడప రెడ్డమ్మ రూటే వేరు**

**కడప అభివృద్ధికి దూకుడుగా ఎమ్మెల్యే**

**బుగ్గ వంక సుందరీకరణతో మరో మెట్టు పైకి**

**దర్గా సమస్య పరిష్కారంతో అన్ని వర్గాలలో మంచి పేరు**

**క్యాడర్‌ను బలోపేతం చేసేలా ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక చర్యలు**

**అన్ని వార్డుల్లోనూ సుడిగాలి పర్యటనలు**

**అనుకున్నది సాధించడమే  లక్ష్యం,,**

**కడప గడపలో అభివృద్ధిపై రెడ్డప్ప గారి ప్రత్యేక ముద్రవేసేలా చర్యలు**

**మాధవి రెడ్డి దంపతుల మజాకా అంటున్న టీడీపీ శ్రేణులు**

ఒక్కొక్క పార్టీలో మహిళా ఫైర్ బ్రాండ్ అంటే కొంతమంది గుర్తొస్తారు. అయితే అలా ఫైర్ బ్రాండ్ గా మారడానికి అనేక సంవత్సరాలు రాజకీయాల్లో కొనసాగుతూ అనేక ఆటుపోట్లు ఎదురైన తర్వాత ఫైర్ బ్రాండ్ నాయకురాలుగా చాలామంది మారిన వారిని చూసి ఉంటాం. అయితే అటు పుట్టిల్లు ఇటు మెట్టిల్లు రెండు కాకలు తీరిన రాజకీయ కుటుంబాలు కావడంతో రాజకీయాలలో ప్రత్యక్షంగా పాల్గొనక ముందే రాజకీయం అంటే ఏందో తెలుసుకొని 2024 ఎన్నికల్లో వైసీపీకి కంచు కోటలాంటి కడప అసెంబ్లీ నియోజకవర్గంలో అడుగుపెట్టి ఎవరూ ఊహించని విధంగా తాను అంటే ఏంటో నిరూపించి, భర్త అడుగుజాడల్లో నడుస్తూనే కడప జిల్లా అభివృద్ధికి ప్రత్యేక బాటలు వేస్తున్న కడప టిడిపి ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి డెవలప్మెంట్లో కూడా రాజకీయాలలో ఎలా దూకుడుగా వెళ్తున్నారో అలానే వెళ్తున్నారని కడప ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఎప్పుడు వచ్చాం కాదు అన్నయ్య బుల్లెట్ దిగిందా లేదా అనే రేంజ్ లో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి దూసుకెళ్తున్నారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి ఎన్నో ఏళ్లుగా కడప లో వేసిన గెలుపు బాటలను చక్కగా వినియోగించుకొని కడప ఎమ్మెల్యేగా మాజీ ఉప ముఖ్య మంత్రి నీ బోల్తా కొట్టించి మాధవి రెడ్డి ఎమ్మెల్యే అయ్యారు. అయితే ఎమ్మెల్యే అయిన తర్వాత తాను అనుకున్న కార్యక్రమం విజయవంతం  అయ్యేలా ఎంత దూకుడుగా అయినా ముందుకు వెళ్లి పనిచేసేందుకు ఒక మహిళ ఎమ్మెల్యేగా ఆమె చేస్తున్న కార్యక్రమాలు సూపర్ సక్సెస్ కావడం గమనార్హం.బుగ్గ వంక సుందరీకరణతో మరో మెట్టు పైకి,,ఎంతోమంది రాజకీయ నాయకులు ప్రాతినిధ్యం వహించిన కడప అసెంబ్లీ నియోజకవర్గంలో కడప పట్టణంలోనే అతి కీలకమైన బుగ్గ వంకను గాలికి వదిలేసారనే విమర్శలు

..మిగతా 2పేజీలో

# సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

**కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదు**

**తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్ రెడ్డిదే**

**రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు**



**రాజంపేట,మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ గా, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ,ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఒకపక్క ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఇవ్వని హామీలను సైతం అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఆదివారం నాడు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జ్ ..మిగతా 2పేజీలో

## విద్యుత్ ఛార్జీలు తగ్గింపు ప్రజలపై భారం తొలగింపు

ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..



కమలాపురం మేజర్‌న్యూస్: 8లో

## అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**ఒంటిమిట్ట మండలంలో మహిళలకు వణుకు పుట్టిస్తున్న వరుస ఘటనలు**

**హత్యా, ఆత్మహత్యా కోణాల్లో దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్; ఒంటిమిట్ట మండల కేంద్రంలో అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. మండల కేంద్రంలోని దిగువ వీధిలో నివాసం ఉంటున్న లాస్య ప్రియ (31)అనే వివాహిత శనివారం రాత్రి తన నివాస గృహంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి రావడంతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.సమాచారం ..మిగతా 2పేజీలో

# భూమంతర్

(మొదటి పేజీ తరువాయి)

తిమ్మిని బమ్మిని చేసి ఉప రిజిస్ట్రార్ కార్యాలయంలో భూమిని రిజిస్టర్ చేయించుకునేందుకు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికే ఇలాంటి అనామక పట్టా భూమి,డి పట్టా దస్త్రాలను కూడా సిద్ధం చేసుకున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి, గతంలో ఇక్కడ పని చేసిన అధికారులు అలాగే ఇప్పటి అధికారులు పాత రికార్డులను ఆధారంగా చూపుతూ భూమిపై హక్కులు చెలాయించేందుకు ఇస్తున్న అనుమతుల పై పెద్ద కుట్ర దాగి ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇటీవల భూముల రీ-సర్వే ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో,వేముల మండలంలో పట్టా భూమి,డి పట్టా భూములను లక్ష్యంగా చేసుకుని కబ్జా యత్నాలు జరుగుతుండడం గమనార్హం. భూముల సరిహద్దులు స్పష్టమవుతున్న ఈ సమయంలో అక్రమ రిజిస్ట్రేషన్ లు చేసుకునేందుకు తెరలేపడం భూ మాఫియా బరి తెగింపుకు నిదర్శనంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిలిపివేసి సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే పట్టా భూముల భద్రతే ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మొత్తానికి ఆదమరిస్తే అన్ని భూములు స్వాహా చేసేలా నయా రియల్ మాఫియా జోరుగా పనిచేస్తుంది అని జోరుగా వార్తలు వినిపిస్తున్నాయి.కావున ఇలాంటి భూముల పై సమగ్ర విచారణ తర్వాత అధికారులు కూడా ముందుకు వెళ్తే బాగుంటుందని లేని పక్షం ఇబ్బందులు తప్పవని పలువురు హెచ్చరిస్తున్నారు.

# సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

చమర్తి జగన్ మోహన్ రాజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారని,మరి ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థలో అనిశ్చితి,ఆర్థిక దోపిడీ,గందరగోళం ఏర్పడిందన్నారు. అంతేకాకుండా విద్యుత్ అనేది ప్రభుత్వానికి అస్త్రం కాదని,ప్రజల జీవితాలతో ముడిపడిన అత్యంత కీలక మౌలిక రంగం,అలాంటి విద్యుత్ వ్యవస్థను జగన్ రెడ్డి తన మూర్ఖపు ఆలోచనలతో నిర్వీర్యం చేశారన్నారు. అదేవిధంగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి,దాదాపు 32 వేల కోట్లు ప్రజలపై భారం మోపిన ఘనత ఒక జగన్ రెడ్డికే దక్కుతుందేనని చమర్తి విమర్శించారు. అంతేకాకుండా జగన్ రెడ్డి వైకాపా ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు యూనిట్ 3.50 రూపాయలు వసూలు చేస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కుటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 1.50 రూపాయి తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుందని ఈసందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు గుర్తు చేశారు. అదే జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో విద్యుత్ 5.19 రూపాయలకు కోనుగోలు చేస్తే,అదే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4.70 రూపాలకే కొనుగోలు చేస్తుందన్నారు. కేవలం గత ప్రభుత్వ హయాంలో కమిషన్లు కోసం కక్కుర్తి పడి,విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని,ట్రూ అఫ్ చార్జీలు 13 పైసలు తగ్గించామని కూడా ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్,వీరబల్లి మండల అధ్యక్షులు భానుగోపాలరాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు,పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

(మొదటి పేజీ తరువాయి)




అందుకున్న ఒంటిమిట్ట సీఐ నరసింహారావు ఘటనాస్థలికి చేరుకుని పరిశీల నలు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, క్షణికావేశంలో లాస్య ప్రియ ఆత్మహత్యకు పాల్పడినట్లు భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతురాలికి ఆరు సంవత్సరాల వయస్సు గల కుమార్తె ఉన్నట్లు తెలిసింది.ఆమె ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు లోతైన విచారణ ప్రారంభించారు. కుటుంబ కలహా లే కారణమా లేక మరేదైనా ఇతర కారణాలు ఉన్నాయా అన్న కోణాల్లో విచా రణ సాగిస్తున్నట్లు సీఐ వెల్లడించారు. అవసరమైతే కుటుంబ సభ్యులు, బంధు వులు, పొరుగువారి వాంగ్మూలాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ ప్రభుత్వాసుపత్రికి తరలించా రు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# అభివృద్ధిలో 'దూకుడు'

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నాయి. ఒకప్పుడు బుగ్గవంకను చూసినవాళ్లు ఇప్పుడు బుగ్గ వంకను చూస్తే గతంలో పాలకులు ఈ పని ఎందుకు చేయలేకపోయారా అని ప్రశ్న తలేత్తక మానదు. ముఖ్యంగా బుగ్గ వంక సుందరీ కరణలో భాగంగా పూర్తిగా పరిశుభ్రం చేయడం, ఎక్కడ ఎటువంటి అపరశుభ్రత లేకుండా బుగ్గ వంక డ్యాం ద్వారా వరదలు వస్తే కడప పట్టణానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం పట్ల కడప ప్రజలకు కూడా ఎమ్మెల్యే పనితీరుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఎందుకంటే గతంలో కడప బుగ్గ వంక లో ఉన్న ఆక్రమణల కారణంగా అనేక వరదలకు గురై కడప లో అనేక ప్రాంతాలు మునిగిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి బుగ్గ వంక సుందరీకరణ పని చేపట్టి కడప ఎమ్మెల్యే తన మార్కు నిరూపించుకున్నారనీ పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.దర్గా విషయంలో వివాదం లేకుండా కడప పట్టణంలో అనేక సంవత్సరాలుగా వివాదాలతో నలుగుతున్న దర్గా విషయాన్ని ఎటువంటి వివాదం లేకుండా అందరి ఆమోదంతో సమస్యను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి పరిష్కరించిన తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ప్రతి చిన్న విషయానికి పంతాలకు పోయే పరిస్థితుల్లో, ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ దర్గా సమస్యను అందరితో కూర్చొని మాట్లాడి అందరికీ నచ్చ చెప్పి సమస్య పరిష్కరించి కడపలో ప్రతి ఒక్కరూ శాంతియుత వాతా వరణానికి కట్టుబడి ఉండాలని ఆ సమస్యను పరిష్కరించిన తీరు పట్ల కడప ఎమ్మెల్యే దంపతులకి ఫుల్ మార్కులు పడ్డాయి. మరి రాజకీయాలలో ఇటీవల ప్రవేశించి కూడా కఠినమైన సమస్యలను సులువుగా పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే దంపతుల దూకుడు కొందరికి నచ్చకపోయినా కడప అభివృద్ధికి కట్టుబడి ఉండడంతో కొన్ని విషయాలలో దూకుడుగా వెళ్తేనే పరిష్కారం సాధ్యమనేది స్పష్టమవుతుంది. డెవలప్మెంట్తో పాటు క్యాడర్ ముఖ్యమే, కడప అభివృద్ధితో పాటు తెలుగుదేశం క్యాడర్ కూడా కడప నియోజకవర్గం లోని అన్ని వార్డులలో పటిష్ట పరిచేలా అటు శ్రీనివాసులు రెడ్డి ఇటు మాధవి రెడ్డి జోరుగా ముందుకు వెళ్తున్నారు. ప్రతి వార్డులను తెలుగుదేశం శ్రేణులను బలోపేతం చేస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ, అటు తనను గెలిపించిన ప్రజలతోపాటు తన వెంట నడుస్తున్న తెలుగుదేశం క్యాడర్ను కూడా కాపాడుకునే దిశగా కడప ఎమ్మెల్యే ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.ఎమ్మెల్యేకు శ్రీనివాసుడే రక్ష,,తిరుమల తొలి గడప కడపకు శ్రీనివాసుని రక్ష ఎంత ఉందో కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డికి ఆమె భర్త శ్రీనివాసుల రెడ్డి రక్ష అంతే బలంగా ఉంది. ఆయన కుటుంబం సుదీర్ఘకాలంగా రాజకీయాలలో ఉండడం, అనేక ఎన్నికలలో కడప జిల్లాలో టిడిపి తరఫున పోటీ చేయడంతో పాటు మంచి పట్టు ఉండడం,



టిడిపిలో కీలక పోస్టుల్లో కొనసాగు తుండడం, ఎత్తుకు పై ఎత్తు వేయడంలోనూ, ప్రత్యర్థుల ను చిత్తు చేయడంలోనూ, అనుకున్న టార్గెట్ను చేరుకోవడంలో చూపించే దూకుడు తనంలోనూ మాధవి రెడ్డికి శ్రీనివాస్ రెడ్డి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. కడప ఎమ్మెల్యే టిడిపిలో ఫైర్ బ్రాండ్ గా మారడం వెనక శ్రీనివా సుని కటాక్షం మాత్రం 100కి 200 శాతం ఉన్నదని, నమ్ముకున్న వారికి మంచి చేసేందుకు ఎంత దూరమైనా వెళ్లే రెడ్డప్ప గారి దంపతులకు పార్టీ అం దదండలు కూడా పుష్కలంగా ఉన్నట్టు స్పష్టంగా అర్థం అవుతుంది.మహానాడు సక్సెస్ తో ఇమేజ్ డబల్ తెలుగుదేశం పార్టీకి గుండెకాయ లాంటి పండుగ మహానాడు కార్యక్రమాన్ని కడప గడపలో విజయవంతం చేయడంతో రెడ్డప్ప గారి కుటుంబానికి టిడిపిలో ఇమేజ్ డబల్ అయింది. ఎందుకంటే తెలుగుదేశం పార్టీలో అతి కీలకమైన పండుగ లాంటి కార్యక్రమం మహానాడు. కడపలో మహానాడు చేయాలంటే ఎంతో మంది అనుమానించా ల్సిన పరిస్థితి.

జగన్ కంచుకోట లాంటి కడప జిల్లాలో మహానాడు చేయా లంటే ఎంతో కష్ట సాధ్యమైన పని అని ఊహించిన తెలుగుదేశం అధిష్టానానికి మహానాడు ను ఎవరు ఊహించని విధంగా సక్సెస్ చేసి పార్టీలో తమకు ఏ పని అప్పగించినా విజయవంతం చేస్తామని శ్రీనివాసుల రెడ్డి, మాధవి రెడ్డి లు నిరూపించి అధిష్టానం వద్ద తమ ఇమేజ్ ను డబల్ చేసుకున్నారు. క్యాడర్ను కాపాడుకోవడంలోనూ, కడప అభివృద్ధి చేసేందుకు అవసరమైతే సూటిగా సుత్తి లేకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరించాలని బహిరంగంగా చెప్పే దమ్ము, ధైర్యం అలాగే తెలుగుదేశం పార్టీ కోసం ఎంత దూరమైనా వెళ్లే దూకుడుతనం కలగలిపిన కడప రెడ్డమ్మ డెవలప్మెంట్ లోను అదే దూకుడుతో ముందుకెళ్లడంతో రాబోయే మూడేళ్లలో కడప అభివృద్ధి మరో మెట్టు ఎక్కేలా కనిపిస్తున్నది అని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి ఎన్నికల ముందు అందరూ కడప రెడ్డమ్మ అని కొనియాడిన రెడ్డప్ప గారి మాధవి రెడ్డి తన పేరు సార్థకం చేసుకునేలా కడప అభివృద్ధికి కట్టుబడి ముందుకెళ్తున్నారని పలువురు ప్రశంసిస్తున్నారు.

## సీనియర్ అడ్వకేట్ ప్రభాకర్ రావును పరామర్శించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : సీనియర్ అడ్వకేట్ ప్రభాకర్ రావు ఇటీవల బెంగళూరులో మోకాలు ఆపరేషన్ చేయించుకుని పోరుమామిళ్లలోని తన స్వగృహమునకు వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి వారి ఇంటికి ఆరోగ్య పరిస్థితులను అడిగి పరామర్శించడం జరిగింది.

## దాతల దాతృత్వం మరవలేనిది

### వృద్ధాశ్రమానికి సీలింగ్ ఫ్యాన్లు వితరణ




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దాతల దాతృత్వం మరవలేనిదని స్థానిక మథర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమ నిర్వాహకుడు అల్ఫాన్స్ రెడ్డి అన్నారు. ఆదివారం వేంపల్లె మహిళా స్ట్రీట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఆశ్రమానికి అవసరమైన సీలింగ్ ఫ్యాన్లు వితరణ చేశారు. అనంతరం వృద్ధులకు బిస్కెట్ లు పంచిపెట్టారు. వీరి సహాకరానికి వృద్ధులు కృతజ్ఞతలు తెలిపారు. అనాథవృద్ధాశ్రమ అభివృద్ధికి, తోడ్పాటుకు దాతలు ముందుకు రావడం హర్షించదగ విషయం అని అల్ఫాన్స్ రెడ్డి వెల్లడించారు.

## వాసవి క్రికెట్ కప్ 20 26 ప్రారంభించిన శ్రావణ్ రాజ్ రెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాసవి క్రికెట్ కప్ 20 26 పోటీలను కడప క్రికెట్ స్టేడియం చైర్మన్ రెడ్డప్ప గారి శ్రావణ్ రాజు రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ వాతావరణంలో యువత కోసం ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి, పరస్పర స్నేహానికి దోహదపడతాయని చెప్పారు. శ్రీ కామిశెట్టి ఆండాలమ్మ, నరసింహులు శెట్టి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఈ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడల్లో పట్టు సాధించాలన్నారు.

## పేరుమార్పు

**ముద్దనూరు రామశేఖర్ (ఉద్యోగి ఐ.డి.35042) వయస్సు 42 సంవత్సరములు తండ్రి ముద్దనూరు లక్షుమయ్యగురుజాల గ్రామము, సింహాద్రిపురం మండలం, వై.యస్.ఆర్.కడప జిల్లా నివాసి అను నేను UCILలో Traders MenB Fitter గా పనిచేస్తున్నాను UCIL నందు నా సర్వీస్ రిజిస్టర్ నందు నా కుమార్తె చరోష్మికబదులు చరోష్మిక శ్రీ దక్షగా ఉంది సెంటిమెంటల్ రీజన్స్‌తో నా కుమార్తె పేరు చరోష్మికగా మార్చబడింది అలాగే నా కూతురు చరోష్మిక D/o Birth 5.10.2017 అయితే నా సర్వీస్ రిజిస్టర్లో 05.10.2015గా ఉందికావున మా కుమార్తె ఆధార్ బర్త్ సర్టిఫికెట్స్ ఆధారంగా మార్చబడింది. ఇక మీదట అన్ని రికార్డులలో పరిగణించ వల సిందిగా మనవి.**

## నేడు ఊటుకూరులో ప్రత్యేక గ్రామసభలు

**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీలో సోమవారం ప్రత్యేక గ్రామసభలో నిర్వహించడం జరుగుతుందని ఊటుకూరు డెవలప్మెంట్ అధికారి కే.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గ్రామసభలు జరగనున్న నేపథ్యంలో కడప డిపిఓ రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు కడప జిల్లాలో ప్రతి పంచాయతీ నందు ప్రత్యేక గ్రామసభ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు కొల్లవారి పల్లి గ్రామపంచాయతీ నందు మరియు మధ్యాహ్నం 12 గంటలకు మిట్టమీద పల్లె గ్రామపంచాయతీ నందు, అలాగే మూడు గంటలకు ఊటుకూరు గ్రామపంచాయతీలో ఆయా గ్రామపంచాయతీ సర్పంచ్ల ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి వి బి జి రామ్ జి చట్టం 2025గా చట్టం తెచ్చిందని , ఈ చట్టం ద్వారా వంద రోజుల పనిని ఇకనుండి 125 రోజులకు పెంచిన విషయాలపై, అలాగే కూలీలకు చెల్లించే వేతనంపై సరైన సమయంలో చెల్లించే విధంగా చర్యలు చేపట్టడం జరిగే మొదలగు విషయాలపై ఉపాధి కూలీలకు, గ్రామ ప్రజలకు ఈ గ్రామ సభల్లో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అతిపెద్ద పండుగైన సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుటకు గాను మన ఊరు స్వచ్ఛ సంక్రాంతి అనే అజెండాపై కూడా గ్రామ ప్రజలకు ఈ గ్రామ సభల్లో వివరించడం జరుగుతుందన్నారు. కావున ఈ గ్రామ సభలకు ఆయా గ్రామ పంచాయతీల అధికారులు, పంచాయతీ సర్పంచులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరడం జరుగుతుందన్నారు.

## రైల్వే కోడూరులో ఆర్‌టీసి బస్సు లారీ ఢీ డ్రైవర్‌కి గాయాలు




**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలం ఉప్పరపల్లి పరిధిలో ఆదివారం ప్రధాన జాతీయ రహదారిపై లారీ, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో డ్రైవర్ కు గాయాలైనట్లు స్థానికులు తెలిపారు . రైల్వే కోడూరు వైపు వస్తున్న లారీ, తిరుపతి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును కుడి వైపు నుంచి ఢీకొంది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బస్సులోని ప్రయాణికులు అందరూ సురక్షితంగా బయటపడ్డారు. రోడ్డు పక్కన ఉన్న బావిని గమనించిన ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యంగా బస్సును బ్రేక్ వేసి ఆపడంతో పెను ప్రమాదం తప్పిందని బస్సులో ఉన్న ప్రయాణికులు, స్థానికులు తెలిపారు.డ్రైవరుకు తప్ప ప్రయాణికులకు ఎవరికీ ప్రమాదం జరగలేదని, అందువల్ల ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## శ్రీ వెంకయ్యస్వామి దేవస్థానం చైర్మన్ ఏర్పాటు చేసిన అల్పాహార విందులో బత్యాల




**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఆదివారం రైల్వేకోడూరు పట్టణంలో శ్రీ వెంకయ్యస్వామి దేవస్థానం చైర్మన్ గౌనూతల ప్రభాకర్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వారు ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో పాల్గొని వారిని వారి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయలు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పలువురు కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

## రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి అఖిలపక్ష కమిటీ డిమాండ్



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయచోటి కేంద్రంగా 14 మండలాలను కలుపుకొని రాయచోటి నీ ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. రాయచోటి ఎన్జీవో హోమ్ లో ఆదివారం ఉదయం అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశమై అన్నమయ్య జిల్లా మూడు ముక్కలైన తర్వాత రాయచోటికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడారు. మూడున్నర సంవత్సరాలు పాటు జిల్లా కేంద్రంగా కొనసాగిన రాయచోటి భవిష్యత్తును ప్రభుత్వం ఎటూ కాకుండా అగమ్య గోచరంగా చేసిందని రాయచోటికి జరిగిన ఘోరమైన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాయచోటిలో ఇప్పటికే కలెక్టర్ ఆఫీసు బంగ్లా ఎస్పీ ఆఫీసు బంగ్లా లతోపాటు సుమారు 70 రకాల ఆఫీసులు ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటి కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందన్నారు. అంతేకాకుండా జిల్లా కేంద్రం ఉందని భరోసాతో అన్ని వర్గాలు ప్రజలు గ్రామాలలో ఆస్తులు సైతం అమ్ముకొని రాయచోటి కేంద్రంలో నివాసాలు కొనుగోలు చేయడం స్థలాలు కొనుక్కోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలందరికీ తీరని అన్యాయం జరిగిందని అఖిలపక్ష కమిటీ విమర్శించింది. గత ఎన్నికల సందర్భంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మారని అన్నారు. రాయచోటి ప్రజల అభిప్రాయం తీసుకోకుండానే సుదూర ప్రాంతంలో ఉన్న మదనపల్లెలో రాయచోటిని విలీనం చేయడం ఈ ప్రాంత వాసులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దడానికి రాయచోటి కేంద్రానికి సమీపంలోనే ఉన్న కడప జిల్లాలోని సుండుపల్లి వీరబల్లి చక్రాయపేట మదనపల్లి జిల్లాలోని కేవీ పల్లి కలకడ గుర్రంకొండ పెద్దమండెం అనంతపురం జిల్లాలోని ఎన్ పి కుంట మండలాలతోపాటు రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు చిన్నమండెం సంబేపల్లి లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాల తోపాటు 14 మండలాలను రాయచోటి కేంద్రంతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మండలాలన్నీ కూడా రాయచోటికి కేవలం 30 కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్నాయని ఈ మండలాల ప్రజలందరూ కూడా అన్ని రకాల పనులకు ఇతర అవసరాలకు రాయచోటిని ఆశ్రయిస్తుంటారని భౌగోళికంగా కూడా శేషాచల అటవీ ప్రాంతానికి పడమటి ప్రాంతానికి ఈ మండలాలు చెందుతాయని వారన్నారు. ఈ సమావేశంలో భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ పి టి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు లోక్సత్తా గిరిబాబు యాదవ్ ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ విశ్వనాథ్, రజక సంఘం శ్రీనివాసులు రమేష్ రమణ ఎంఐఎం పార్టీ ఎం ఖాదర్ బాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నై కృష్ణ లంబాడి సంగం శంకర్ నాయక్ ఎస్ టి యు నాయకులు వై విశ్వనాథరెడ్డి హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రెడ్డి అప్ప రెడ్డి కాంగ్రెస్ పార్టీ మన్సూర్ అలీ ఖాన్ ఎం వెంకటరమ జనసేన పార్టీ రియాజ్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ అస్లాం సహారా వెల్ఫేర్ అసోసియేషన్ అఫ్తాబ్ ఐ ఏ ఎల్ న్యాయవాదులు డి నాగమణి నిరంజన్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ కె విక్రమ్ ఆర్ అమీర్ భాష బహుజన రక్షణ సమితి నాయకులు నాగార్జున ఉపాధ్యాయులు రెడ్డన్న ఎస్ జనార్దన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లా ఆకాంక్షను నెరవేర్చిన కూటమి ప్రభుత్వం

### 11న జనసేన ఆధ్వర్యంలో ధన్యవాద్ బైక్ ర్యాలీ- ఏపీఐఐసీ డైరెక్టర్ డాక్టర్ మైఫోర్స్ మహేష్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని,దశాబ్దాల కల అయినటువంటి మదనపల్లి జిల్లా హామీని అమలు చేయడమే ఇందుకు నిదర్శనమని ఏపీఐఐసీ డైరెక్టర్,జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ మైఫోర్స్ మహేష్ పేర్కొన్నారు.ఆదివారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య మదనపల్లి జిల్లా కలను నిజం చేసిన కూటమి రథసారథులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేయడం కోసం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీ 11 గంటల 11 నిమిషాలకు ధన్యవాద్ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లుఆయన తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేయకపోవడంతో సుమారు 600 రోజులకు పైగా మదనపల్లె జిల్లా కేంద్రంగా చేయాలని ఉద్యమం చేసినా కనీసం ప్రభుత్వం పట్టించుకోకపోగా మదనపల్లి జిల్లా కోసం పోరాడిన ప్రతి ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టి కోర్ట్ చుట్టూ తిప్పిన సంగతి మనకందరికీ తెలిసిందేనన్నారు.కానీ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక మదనపల్లె జిల్లా వాసుల కలైనటువంటి అన్నమయ్య మదనపల్లి జిల్లాను ఎన్డీఏ ప్రభుత్వ రథసారథులు అయినటువంటి ప్రధానమంత్రి,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి సహకారంతో నిజం చేసిన ఈ తరుణంలో మనం మదనపల్లి జిల్లా వాసులుగా వాళ్లకి ధన్యవాదాలు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.అందులో భాగంగా ఈనెల 11వ తేదీ మదనపల్లి జిల్లా జనసేన పార్టీ కార్యాలయం దగ్గర నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ బైక్ ర్యాలీ అంబేడ్కర్ సర్కిల్,సిటిఎం రోడ్ టౌన్ బ్యాంక్,బెంగళూరు బస్టాండ్,శ్రీకృష్ణదేవరాయ సర్కిల్,ఎన్టీఆర్ సర్కిల్ నీరుగుట్టువారిపల్లి మీదుగా జనసేన పార్టీ కార్యాలయం వరకు సాగుతుందన్నారు.జనసేన అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేయడం కోసం జరిగే ఈ బైక్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు అమర నారాయణ,జనసేన పార్టీ నాయకులు సందీప్ రెడ్డి,రమణారెడ్డి,చిరంజీవి,రాజా,మనోజ్,నరేష్,నాగేంద్ర జనసేన పార్టీ మహిళ నాయకురాలు శోభ,సునీత,జయభవ్య,భారతి తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ చైతన్య స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణం మాసాపేటలోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి కడప జిల్లా డివిజన్ ఏ.జి.ఎం రమణయ్య సిబ్బందికి, విద్యా ర్థులు, వారి తల్లిదండ్రులకు సంక్రాంతి శుభా కాంక్షలు తెలియజేశారు.ఆయన ఆదేశాలననుసరించి నిర్వహించిన వేడుకలను ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా టెంకాయ కొట్టి ప్రారంభించారు. సాంప్రదాయం ప్రకారం కొత్త కుండలో పాలు పొంగించి భోగి మంటవేశారు.విద్యార్థులు సాంప్ర దాయ వస్త్రధారణలతోబాటు రైతుల వేషధారణలతో పాఠశాల ప్రాంగణమంతా,పూరిపాక,పచ్చని తోరణాలు,కోడిపందాలు రంగ వల్లులతో పల్లెటూరి వాతావరణం నెలకొంది. భోగిమంట అనంతరం ప్రిన్సిపల్ కళాభారతి వైస్ ప్రిన్సి పాల్స్ జీవానందం,సెలీనా,సను మరియు ఉపాధ్యాయులు విద్యా ర్థుల తలపై భోగిపళ్లు దోసిట్లతో పోసి ఉత్తమ విద్యా బుద్ధులు సిద్ధిరస్తు అంటూ దీవించారు. అనంతరం పిల్లలతో కలిసి గాలిపటాలను ఎగురవేశారు. అంతకు ముందు పిల్లలను ఉద్దేశించి మహబూబ్ బాషా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి పల్లెటూరులో మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరుపుకునే మొట్ట మొదటి పండుగ సంక్రాంతిని భోగి, కనుమ, సంక్రాంతి పేరుతో ప్రతి ఏడాది జనవరిలో జరుపుకుంటార న్నారు.రైతులు తాము కష్టపడి పండించిన పంటను ఇంటికి తెచ్చుకుని తమనేస్తాలైన ఎడ్లను అందంగా అలంకరిస్తారని పండగ విశిష్టతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు వెంకటేశ్వర్లు,శ్రీనివా సులు, వరప్రసాద్ తోబాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతాభావ ప్రశంసలు

### ఉల్లి రైతుల్లో ఆనందాల హర్షాతిరేకాలు




పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: మండల వ్యాప్తంగా ఉల్లిపశీటతో నష్టపోయిన రైతుల్లోఆనందం ఒకవైపు మరో వైపు కృతజ్ఞతా భావం. రైతుల కష్టనష్టాలను తెలుసుకొని వారి వెన్నంటి నడిచే వాడే నిజమైన నాయకుడ ని, చిన్న వయసులోనే అనూహ్యంగా రాజకీయాల్లో ప్రవేశించి ప్రజానాడిని తనదైన శైలిలో పసిగట్టి అతి కొద్ది కాలంలోనే ప్రజల్లో అభిమానాన్ని సంపాదించుకున్న కమలాపురం శాసనస భ్యులు పి కృష్ణ చైతన్య రెడ్డి పై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతుండడం గమనార్హం..రైతన్న వాడు నష్టానికి తప్ప లాభానికి కాదన్న ప్రస్తుత పరిస్థితిలో ఉల్లి వేసిన ప్రతి రైతు ఉరి వేసుకునే సమయంలో వారి కష్టనష్టాలను తెలుసుకొని ప్రజా ప్రతినిధిగా, ప్రజా నాయకుడిగా శాసనసభలో ప్రజల పక్షాన నిలిచి నష్టపో యిన ప్రతి ఉల్లి రైతు పంటను కిలో పన్నెండు రూపాయల తో కొనుగోలు చేయాలని కడప పర్యటనలో చంద్రబాబు చెప్పిన మాటను శాసనసభ సమావేశాల్లో గుర్తుచేసి, హెక్టారు కు 50 వేల రూపాయలు నష్ట పరిహారంగా ఉల్లి రైతుల ఖాతాలలో జమ అయ్యేటట్లు తమ వాణిని వినిపించి సఫలీకృతమైన సందర్భంలో రైతుల కళ్ళ లో ఆనందం ఓవైపు, శాసన సభ్యుని పై కృతజ్ఞతా భావం మరోవైపు నియోజకవర్గ వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతుండటం విశేషం..

## జిల్లా ఎన్జీజీవోస్ అధ్యక్షులు బి. శ్రీనివాసులుకు స్వాగతం పలికిన పులివెందుల ఎన్జీజీవోస్




పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల: ఏపీ ఎన్జీజీవోస్ కడప జిల్లా అధ్యక్షుడు శ్రీ.బి.శ్రీనివాసులు గారు, జిల్లా సెక్రటరీ నిత్యపూజయ్య జిల్లా కోశాధికారి శ్రీనివా సులు గారు, జిల్లా జాయింట్ సెక్రటరీ.పద్మనాబరావు(పద్దు) గారు అనంతపురం పర్యటన సందర్భంగా పులివెందుల ఎన్జీజీవోస్ హోమ్ దగ్గర జిల్లా అధ్యక్షులకు వారి బృందంనకు స్వాగతం పలకడమైనది. ఈ కార్యక్రమములో పులివెందుల నుండి జిల్లా ఉపాధ్యకులు సిద్దయ్య, పులివెందుల తాలూకా అసోసియేట్ ప్రెసిడెంట్ సుకుమార్, నరేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు గారు మాట్లాడుతూ పులివెందుల ఉద్యగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, రాష్ట్ర ఎన్జీజీవోస్ అధ్యక్షులు శ్రీ.ఏ.విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ.డి.వి.రమణ గారి ఆధ్వర్యంలో ఉద్యగుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తూ ఉద్యగులకు రావలసిన జి.పి.ఎఫ్. మరియు ఏ.పి.జి. ఎల్.ఐ, టి.ఏ., మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు అన్నియు ఒక్కొక్కటిగా క్లియర్ చేస్తూ రాష్ట్ర సంఘము చేస్తుందని, అలాగే ఉద్యోగుల అసోసియేషన్ భవనాలకు సంబందించిన ఆదాయ వనరులను వ్యక్తి గత ఖర్చులకు వాడకూడదని, ఎవ్వరైనా దుర్వినియోగం చేస్తే ఎంతటి వారిపైన చర్యలు ఉంటాయి అని రాష్ట్ర అధ్యక్షులు శ్రీ.ఏ.విద్యాసాగర్ తెలిపారు అని జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు.


## ఉపాధ్యాయ సంగం సంగం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసంలో తెలుగునాడు ఉపాధ్యాయ సం ఘం క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగిందిఈ కార్యక్రమంలో టిఎన్‌యుఎస్ రాష్ట్ర సలహాదారు ఎన్. ఓబులేసు యాదవ్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు రమణ య్య జిల్లా అధ్యక్షులు పద్మభూషణ్ ప్రధాన కార్యదర్శి నారాయణ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టిఎన్‌యుఎస్ కీలక పాత్ర పోషించాలని, సంఘం మరింత బలోపేతం కావాలని వారు ఆకాంక్షించారు.

## పుష్పగిరిలో అరుదైన గీతోపదేశ కుడ్య శిల్పంకూర్చున్న కృష్ణుడు

### నిలబడి ఉన్న అర్జునుడు - విశిష్ట శిల్పకళ..



**వల్లూరు మేజర్ న్యూస్:** మండలంలోని దక్షిణ కాశీగా, పంచనదీ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పుష్పగిరి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ గోడపై చెక్కిన గీతోపదేశ కుడ్య శిల్పం అత్యంత అరుదైనదని రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు, ఆదివారం ఆయన ఈ వివరాలను విలేకరుల ద్వారా ఇచ్చిన సమాచారం మేరకు సాధారణంగా గీతోపదేశ ఘట్టంలో శ్రీకృష్ణుడు నిలబడి, కూర్చున్న అర్జునునికి ఉపదేశం చేస్తూ దర్శనమిస్తాడని, అయితే పుష్పగిరి ఆలయంలో మాత్రం దీనికి భిన్నంగా శ్రీ కృష్ణుడు కూర్చుని, అర్జునుడు నిలబడి ఉన్న రూపంలో గీతోపదేశం చేయటం విశేషమని పేర్కొన్నారు, విశ్వరూప సందర్శనానికి ముందున్న ఘట్టాన్ని ఆనాటి శిల్పులు ఎక్కడా లేని విధంగా ఈ కుడ్య శిల్పంలో ఆవిష్కరించారని తెలిపారు, కురుక్షేత్ర యుద్ధం చేయటానికి అర్జునుడు సంకోచించిన సమయంలో, తన కర్తవ్యాన్ని నిర్వర్తించాల్సిందిగా శ్రీకృష్ణుడు ఉపదేశించే సన్నివేశమే గీతోపదేశమని, భగవంతునిపై భారం వేసి ధర్మం కోసం పోరాడాలని చెప్పే మహత్తర సందేశం ఇందులో దాగి ఉందన్నారు, భారతదేశ ఆధ్యాత్మికత, సంస్కృతిపై గీతోపదేశం అపారమైన ప్రభావాన్ని చూపిందని చెప్పారు, ఈ కుడ్య శిల్పంలో శ్రీకృష్ణ పరమాత్మ కుడికాలు మడిచి, ఎడమకాలు ప్రక్కకు వంచి, దానిపై ఎడమ క్రింది చేతిని వయ్యారంగా ఉంచి, సుఖంగా కూర్చున్న భంగిమలో దర్శనమిస్తాడని వివరించారు, కుడివైపు పై చేతిలో చక్రం, క్రింది చేయి అర్జునుని వైపు చూపిస్తూ, ఎడమవైపు పై చేతిలో శంఖాన్ని పట్టుకొని, ముఖాన్ని అర్జునుని వైపుకు తిప్పినట్లు చెక్కారని తెలిపారు, తలపై కిరీటమకుటం, ఎడమ చేతికి కేయూరం, ఉదరబంధం, యజ్ఞోపవీతం, చెవులకు చేప ఆకారపు కుండలాలు, నడుము నుంచి పిక్కల వరకు పట్టు వస్త్రాలు ధరించిన రూపాన్ని శిల్పులు సజీవంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు, అర్జునుడు శ్రీకృష్ణుని ఎడమచేతుల వైపు నిలుచుని, ఎడమ చేతిలో ధనుస్సును పట్టుకుని, రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నట్లు చిత్రీకరించారని చెప్పారు, అర్జునుడి తలపై కిరీటమకుటం, ఉదరబంధం, యజ్ఞోపవీతం, పొడవాటి కుండలాలు, నడుము నుంచి పిక్కల వరకు పట్టు వస్త్రాలు ధరించిన ఈ ఘట్టాన్ని శిల్పులు ఆద్యంతం కళ్లకు కట్టినట్లు చెక్కారని తెలిపారు, ఈ అరుదైన కుడ్య శిల్పం పుష్పగిరి ఆలయ శిల్ప సంపదకు మరింత వైభవాన్ని తీసుకొచ్చిందన్నారు..

## కడపజిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోధ నేతర సిబ్బంది అధ్యక్షుడిగా బి .హరి ప్రసాద్ ఏకగ్రీవ ఎన్నిక




**కడప, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధనేతర సిబ్బంది కడప జిల్లా శాఖ సంఘం ఎన్నికలు ఆదివారం కడప బాలికల డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ ఎన్నికలో కడప జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోధ నేతర సిబ్బంది అధ్యక్షుడుగా హరిప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా శేఖర్, ట్రెజరర్ గా రాజేష్ కుమార్ ,అసోసియేట్ అధ్యక్షుడుగా ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గంగాధర్, ఉపాధ్యక్షులుగా శ్రీరాములు, మురళి ,కృష్ణ చైతన్య ,సుబ్బారావులను అసోసియేషన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ బోధనేతర సిబ్బంది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ సహకారంతో పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. తనని ఎన్నుకున్నకడప జిల్లాప్రభుత్వ డిగ్రీకళాశాలల బోధ నేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## 9న వెల్లాల ఆలయంలో వేలంపాట

### ఈవో కె.వి.రమణ

**రాజుపాళెం,మేజర్‌న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధిగాంచిన వెల్లాల దేవస్థాన ము లకు సంబంధించిన భక్తులతలనీలాలువసూలు చేసుకునేందుకు టెంకాయల అంగడి నిర్వహణ పూజా సామాగ్రి విక్రయ హక్కు తదితర వాటికి ఈనెల 9న శుక్రవారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కె.వి.రమణ తెలిపారు దేవస్థానం ఆవరణంలో టెంకాయల విక్రయం నిర్వహణ వేలం పాటకు ధరావత్తు రూ 50,000 వేలు భక్తుల తలనీలాలు వసూలు చేసుకునేందుకు ధరావత్తు రూ1,00,000 లక్ష కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు ధరావత్తు రూ10,000 వేలు పూజా సామాగ్రి విక్రయించుకునేందుకు ధరావత్తు రూ10,000 వేలు చెల్లించి పాటదారులు వేలంపాటలో పాల్గొనాలన్నారు.హెచ్చుపాట దారుని ధరావత్తు మినహాయించి మిగిలిన పటాదారుల ధరావత్తు పైకం తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు.హెచ్చు పాటాదారునికి వీటి నిర్వహణ ఒక ఏడాది పాటు అవకాశం కల్పిస్తామన్నారు వేలంపాట దారులు ధరావత్తు సొమ్మును నగదు రూపంలో చెల్లించాల్సి ఉంటుంద న్నారు అదే రోజు స్వామివారికి సమర్పించిన పంచలు అమ్మవారి చీరలు వేలంపాట నిర్వహిస్తామన్నారు ధరావత్తు రూ1,000 రూపాయలు చెల్లించాలన్నారు హెచ్చుపాటదారుడు పూర్తి పైకం చెల్లించిపంచలు, చీరలు తీసుకువెళ్లాలన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి..!

### పలు దుకాణాలలో తనిఖీలు ..మున్సిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి.




బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణాన్ని ప్లాస్టిక్ లేని మున్సిపాలిటీగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు ప్లాస్టిక్ కవర్ల మహమ్మారిని నిర్మూ లిద్దామని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. ప్లాస్టిక్ కవర్లను నిషేధ చాలంటూ పట్టణం లో ని పలు షాపులలో ప్లాస్టిక్ నిర్వహిస్తు న్నారంటూ ఫిర్యాదులు రావడంతో మున్సిపల్ కమిషనర్ షాపులను తనిఖీలు చేశారు. ప్రతి ఒక షాప్ మున్సిపాలిటీ వారి పిలుపు మేరకు సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించారన్నారు షాప్ యజమానులతో కమీషనర్ గారు మాట్లాడుతూ పట్టణంలో చాలావరకు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా బయో డీ గ్రేడబుల్ వాడుతున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రతి ఒక్కరు కూడా ఎట్టి పరిస్థితిలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా లిబయో డీ గ్రేడబుల్ కవర్లు వాడి స్వచ్ఛ బద్వేల్‌కి సహకరించాలని దుకాణదారులను తోపుడు బండ్ల వ్యాపారస్తులను ఆయన కోరారు.


## మన ఊరు స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం



**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలం లో అన్నిగ్రామపంచాయతీలలో ఎంపీడీవో మహబూబ్ బీ అధ్వర్యంలో ఎగువ రామాపురం గ్రామపం చాయతీ ఎగువ తమళ్ళ పల్లె గ్రామపంచాయతీలో మన ఊరు స్వపు సంభ్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాములో ఇంటి పరిసరాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను మట్టిటి దిబ్బలను. చెత్తకుప్పలను జెసిబిల ద్వారా తొలగించి గ్రామాన్ని పరిశుభ్రం చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుకు గ్రామంలోని ప్రజలు తమ ఇం టి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండుకొని ప్రతిరోజు వచ్చే బండ్లలో చెత్త పొడి చెత్తను వేరువేరుగా వేసి గ్రామాన్ని శుభ్రంగా ఉండుకోవాలన్నారు. అలాగే ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్తను గ్రామపంచాయతీ వారికి ఇచ్చి చెత్త నుండి నం సృష్టించే కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో, రామాపురం సర్పంచ్ వెంకటయ్య ఎగువ తమ్ముళ్ళ పల్లె సర్పంచ్ ఓ సంజయ్ రాజ్ డిప్యూటీ ఎంపీడీవో మురళి మోహన్ పంచాయతీ కార్యదర్శి,సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## టిడిపిలో బలమైన నేతగా ఎదుగుతున్న పఠాన్ ఖాదర్ ఖాన్

### పార్టీ నాయకుల సమక్షంలో పోతబోలులో ఘనసన్మానం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** టిడిపిలో అంచలంచెలుగా ఎదుగుతున్న నాయకుడు పఠాన్ ఖాదర్ ఖాన్ అని మాజీ ఎంపీపీ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీకే వెంకటరమణ పేర్కొన్నారు.ఆయన ఆధ్వర్యంలో పోతపోలు గ్రామానికి చెందిన వ్యక్తి పఠాన్ ఖాదర్ ఖాన్ జిల్లా పరిధిలో అత్యంత కీలకమైన తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,గ్రామస్తులు సంయుక్తంగా శనివారం ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ టిడిపి కష్టకాలంలో ఉన్నప్పుడు బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మంత్రి నారా లోకేష్ బాబు సహకారంతో తెలుగుదేశం పార్టీలో మంచి నాయకుడిగా ఎదిగిన మా గ్రామ మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్ భవిష్యత్తులో మరిని ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సూదిల్లా సుధాకర్,వెంకటేష్,గ్రామ పెద్దలు సీనియర్ నాయకులు వెంకటరమణ,రమణారెడ్డి,అప్పిరెడ్డి,మహబూబ్ బాషా,షంషీర్,పఠాన్ సర్దార్ ఖాన్,హైదర్ వలీ,నారాయణ రాయల్ గ్రామంలోని కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆశాజ్యోతి,బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ అని ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.లూయిస్ బ్రెయిలి 217 జయంతి వేడుకలను విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఆదివారం మదనపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ లిపి ద్వారా అంధులు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారన్నారు.విద్య ద్వారా లోకాన్ని చూడగలగుతున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం సుబ్బారెడ్డి,కొత్తవారిపల్లె జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం మోహన్,కొత్తఇండ్లు పాఠశాల ఉపాధ్యాయుడు గురుప్రసాద్,మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,వెంకటరమణ రెడ్డి,నవజీవన్ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు కృష్ణమూర్తి,టీచర్ మంజుల,పాలిటెక్నిక్ కాలేజ్ సీనియర్ అసిస్టెంట్ నాగమణి,కృష్ణప్ప,ఐడిబిఐ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్,బీసీ వెల్ఫేర్ కరుణాకర్,భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు నాగేంద్ర,రెడ్డెమ్మ, రామచంద్ర, ఉపాధ్యాయులు, ఇతర శాఖల అంధ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాహనదారులు రహదారి భద్రత నియమాలను పాటించాలి



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటించాలని మదనపల్లె ఆర్టీఓ అశోక్ ప్రతాప్ రావు పేర్కొన్నారు.జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2026ని పురస్కరించుకొని ఆదివారం మదనపల్లె మోటార్ వాహన తనిఖీ అధికారి (ఎంవిఐ),ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కలిసి పట్టణంలోని అమ్మచెరువుమిట్ట రింగ్ రోడ్డులో తప్పుదారి (వ్రాంగ్ డైరెక్షన్) వాహనాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్టీవో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,అలాగే లైట్ మోటార్ వాహన (ఎల్.ఎం.వి) డ్రైవర్లు సీటు బెల్టు ధరించాల్సిన ప్రాముఖ్యత గురించి రహదారి వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కరపత్రాలు పంపిణీ చేశామన్నారు.వాహనాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని,తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంవిఐలు,ఆర్టీవో కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ మెడికల్ స్టోర్ లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**మదనపల్లి,మేజర్‌న్యూస్ :** ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ హెచ్చరించారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్ లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి మందులు అమ్ముతున్నారన్న వార్త ఈనెల ఒకటో తారీఖున ఒక పత్రికలో రాగా దీనిపై జిల్లా డీసీహెచ్ఎస్ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఎస్ మాట్లాడుతూఈ వార్తపై.... గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మదనపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని ఫార్మసీ విభాగంలో విచారణ జరపగా ప్రైవేట్ మెడికల్ స్టోర్లో ప్రభుత్వముద్రతో దొరికిన మెట్రోనిడాజోల్ ఇంజక్షన్ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయబడ్డ ఇంజక్షన్ కాదని తేలిందన్నారు. గత నెల 31న మణివారన్ అనే వ్యక్తి జ్వరం కారణంగా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాడని చికిత్స కోసం పారాసెటమాల్ మందును వాడమని డాక్టర్ తెలపగా సదరు వ్యక్తి ప్రైవేటు మెడికల్ స్టోర్ లో పారాసెటమాల్ మందు కోసం వెళ్ళారని, ప్రైవేటు మెడికల్ స్టోర్లో పేరాసిటమాల్ బాక్సులో మెట్రో నీడజోల్ ఇంజక్షన్ కనబడడం జరిగిందన్నారు. మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో 185 మెట్రోనిడాజోల్ ఇంజక్షన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. యు ఈ 420దీ034 బ్యాచ్ నంబర్ కలిగిన ఇంజెక్షన్ మెట్రోనిడాజోల్ మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపులో విక్రయించబడిన మెట్రోనిడాజోల్ ఇంజెక్షన్ బ్యాచ్ నంబర్ యు ఈ 420దీ029 సిడిఎస్ తిరుపతి నుండి మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయబడలేదని, ఆసుపత్రి సూపరింటెండెంట్ సి డి ఎస్, తిరుపతి వారికి అక్టోబర్ 04, 2025 న లేఖ ద్వారా తెలపగా సదరు ఇంజక్షన్ బ్యాచ్ నెంబర్ యు ఈ 420దీ034 ను సిడిఎస్ తిరుపతి వారు మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి సరఫరా చేయడం జరిగిందన్నారు. అపోలో మెడికల్ షాపులో ప్రభుత్వ సరఫరాకు చెందిన ఇంజెక్షన్ మెట్రోనిడాజోల్ బాటిల్ ఒక్కటే గుర్తించబడిందని డిసిహెచ్ఎస్ పేర్కొన్నారు.ఈ అంశంపై చేపట్టిన విచారణ దృష్ట్యా సదరు ప్రైవేట్ మెడికల్ స్టోర్ లో అమ్మబడ్డ మెట్రో నిడజోల్ ఇంజక్షన్ బ్యాచ్ నెంబర్ యు ఈ 420దీ029 మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందినది కాదని అన్నమయ్య జిల్లా డిసిహెచ్ఎస్ ధ్రువీకరించారు.ఈ అంశంపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రైవేట్ మెడికల్ స్టోర్లలో ప్రభుత్వ మందులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బయోటెక్నాలజీలో ఆయేషా షెరీఫ్ పరిశోధనలకు డాక్టరేట్ శుభాకాంక్షలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెకు చెందిన ఆయేషా షెరీఫ్ (జె.ఎన్.టి.యు) అనంతపురము నుండి బయోటెక్నాలజీలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీ.హెచ్.డి) పట్టాను విజయవంతంగా అందుకున్నారు.ఆమె సమర్పించిన పరిశోధనా పత్రం స్టడీ అండ్ అనాలిసిస్ అఫ్ బయోగ్యాస్ ప్రొడక్షన్ యూసింగ్ రహోడోప్సెడొమోనస్ ఫేకలీస్ ఇన్ ఆన్ అనారోబిక్ డైజెస్టర్ పునరుత్పాదక ఇంధనం మరియు వ్యర్థాల నిర్వహణ రంగంలో ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలిచింది.ఆయేషా అలీప్ ఇండస్ట్రియల్ పార్క్ మురుగునీటి శుద్ధి ప్లాంట్ నుండి ఒక కొత్త సూక్ష్మజీవిని గుర్తించి,దాని ద్వారా క్యాంటీన్ వ్యర్థాల నుండి బయోగ్యాస్ ఉత్పత్తిని పెంచే విధానాన్ని కనుగొన్నారు. ఆమె పరిశోధనలో మైక్రోబయాలజీ,బయోఇన్ఫర్మేటిక్స్ మరియు రియాక్టర్ డిజైన్ వంటి అంశాలు మిళితమై ఉన్నాయి. కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆమె 'కోహినూర్ ఇండస్ట్రీస్' అనే స్టార్టప్‌ను స్థాపించి,పర్యావరణహిత ప్యాకేజింగ్ పరిష్కారాలపై దృష్టి సారించారు.ప్రస్తుతం ఈ సంస్థ ఏఐసీ అలీప్ వెహబ్ ఎంఎస్ఎంఈ ఇంక్యుబేటరులో ఉంది.ఈ పరిశోధన డాక్టర్ ఎం. మొహిబ్బే ఆజం (ఐసీఏఆర్ - ఐఐఆర్ఆర్) మరియు ప్రొఫెసర్ కె.శేష మహేశ్వరమ్మ (జేఎన్టియుఎసీఈపి)ల పర్యవేక్షణలో జరిగింది.ఆమెకు ఐఐసిటి,జెఎన్టియుహెచ్ మరియు సిప్రా ల్యాబ్స్ నిపుణుల నుండి శిక్షణ లభించింది.అంతర్జాతీయ జర్నల్స్‌లో ఆమె రాసిన నాలుగు వ్యాసాలు ప్రచురితమయ్యాయి.ఆయేషా షెరీఫ్ తన కుటుంబంలో పీహెచ్‌డీ సాధించిన మొదటి వ్యక్తి.ఆమె తన ఈ విజయాన్ని తండ్రి షెరీఫ్ అహమ్మద్ (విశ్రాంత డీవీఈఓ) మరియు తన భర్త డాక్టర్ జహూరుల్లా ఎస్.ఎండి (సిఐఓ,ఏ.ఎల్.సి అలీప్ ఉయ్ హబ్,ఏఎల్ఎం నీతి అయోగ్)కు అంకితమిచ్చారు.తన భర్త డాక్టర్ ఎస్.ఎండి జహూరుల్లా ప్రోత్సాహం,సహకారం మరువలేదని కొనియాడారు.తనకు డాక్టరేట్ రావడానికి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ నేపథ్యంలో ఆయేషా షెరీఫ్ ను పట్టణంలో విద్యావేత్తలు,ప్రముఖులు అభినందించారు.


## చైతన్య సంస్థలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

### హాజరైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాత




ామదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : చైతన్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సుజాత విచ్చేశారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్,కోశాధికారి పట్నం గిరిజమ్మాల్,సలహాదారులు నాగరాజు,జనరల్ సెక్రటరీ ఏ.కవితా రాణి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కవితా రాణి మాట్లాడుతూ దళిత బహుజన స్త్రీ జనోద్ధరణ,మహిళా విద్యకు తనజీవితాన్ని అంకితం చేసిన త్యాగమయి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఆమె జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శనీయమన్నారు.అనంతరం విశిష్ట అతిథి విశ్రాంత ఉపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మార్గాలను,ఉద్దేశాలను,ఆశయాలను చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులకు ఆపాదిస్తూ వారి అభివృద్ధికి సహకరిస్తున్న యాజమాన్యానికి,సంస్థ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు ప్రస్తుత సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు.సంస్థ అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు.తదుపరి ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సావిత్రిబాయి పూలే గారి వేషధారణతో మరియు ఉపన్యాసాలు,పాటలు,నాటకాలతో అలరించారు.ఎంపీ ఆనందన్ మరియు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సుజాతను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## ఘనంగా గోదాదేవి కళ్యాణం



రాజంపేట మేజర్‌న్యూస్: రాజంపేట పట్టణం కడప రోడ్డు లోని తోట కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆండాళ్ భక్త సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీవారు గోదాదేవి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల వేదమంత్రాలతో ఈ కార్యక్రమాన్ని వేడుకగా జరిపించారు. ఇందులో భారీ సంఖ్యలో భక్తులు హాజరై గోదాదేవి కళ్యాణాన్ని కన్నుల పండువగా తిలకించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు చుట్టూ పక్కల మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తాళ్లమాపురం గ్రామంలో ఆదివారం వికసిత్ భారత్ – జి రామ్ జి నిధులు 31 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తానే గతంలో తాళ్లమాపురం ప్రజలకు ఇంటి స్థలాలు అందించానని, రోడ్డు నిర్మాణం చేపట్టానని, ప్రస్తుతం కూడా తానే రోడ్లు వేస్తున్నానని, గతంలో ఏ ఎమ్మెల్యే పట్టించు కోలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ పేట చంద్రశేఖర్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ డైరెక్టర్ శ్రీనివాసాచారి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి, మల్లిఖార్జున, జనసేన మంచి శివకుమార్, దండు శీను, కొండారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట సుబ్బయ్య, చుండూరు వెంకట సుబ్బయ్య, రఘురాం, గంగిరెడ్డి, మధు, దస్తగిరి, ప్రసాద్, పాలకొండారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజేష్, రమేష్, రామచంద్రా రెడ్డి, యల్లారెడ్డి, నిరంజన్ రెడ్డి, మధు, సునీల్, సుబ్బరాయుడు, సాయి, ఉదయ్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపల్లి కొండారెడ్డి సేవాసమితి దివ్యాంగునికి ఆర్థిక సహాయం



పులివెందుల మేజర్ న్యూస్ : పట్టణంలోని క్రిస్టియన్ లైన్ లో నివసిస్తున్న శామ్యూల్ అనే దివ్యాంగుడు రెండు కాళ్లు దెబ్బతిని మంచంలో ఉన్న దయనీయమైన పరిస్థితుల్లో, చలించిపోయిన ప్రముఖ స్వచ్ఛంద సేవకులు నక్కలపల్లి కొండారెడ్డి సేవా సమితి మిత్ర బృందం దివ్యాంగుని ఇంటికివెళ్లి, ఆయనను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. దివ్యాంగునికి చేయూతనిచ్చిన సేవాసమితి సభ్యులకు శామ్యూల్ కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో విశాఖపట్నంకు చెందిన బానియన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న మానవత సమావేశం

### - వేంపల్లె శాఖ ఛైర్మన్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి

వేంపల్లె మేజర్ న్యూస్:ఈనెల 7వ తేదిన మానవత మాసాంతర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వేంపల్లె శాఖ ఛైర్మన్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ఈ సమావేశానికి మానవత వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాలు, పురోగతిపై చర్చించనున్నారు. అలాగే చక్రాయపేట మండలం శాఖను ఏర్పాటుతో పాటు ఆ ప్రాంతంలో బాడి ఫ్రీజర్ ని వ్యవస్థాపకుడు రామచంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమాలకు మానవత కుటుంబ సభ్యులు తప్పనిసరి హాజరై విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటలకు మాసాంతర సమావేశం ప్రారంభం అవుతుందన్నారు.

## వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఘనంగా లూయి బ్రెయిలీ 217 వ జయంత్యోత్సవం

**పులివెందుల మేజర్‌న్యూస్:** సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు, అటువంటి ప్రధానమైన కళ్ళు లేకపోయినప్పటికీ అంతులేని ఆత్మవిశ్వాసంతో అద్భుతాలు సృష్టించిన లూయిస్ బ్రెయిల్, హెలెన్ కెల్లర్ , అంధకవిశూరదాసు , అంధ గణితబ్రహ్మ లక్కోజు సంజీవరాయశర్మ, ఆంగ్లకవి జాన్ మిల్టన్ లాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అన్నిఅవయవాలు సక్రమంగా ఉండి కూడా, సమాజానికి ఎటువంటి ఉపయోగంలేని వ్యక్తులతో పోల్చితే, అవయవాలు లేకపోయినా, అద్భుతాలు సృష్టిస్తున్న విభిన్నప్రతిభావంతులే అందరికీ స్ఫూర్తిప్రదాతలని, తాను దివ్యాంగుడైనప్పటికీ తోటి వికలాంగులకు చేయూతనిస్తున్న హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి ఉద్యోగులందరికీ ఆదర్శమని, ఆయనసేవాస్ఫూర్తి ప్రశంసనీయమని పులివెందుల సాంఘిక సంక్షేమ సహాయఅధికారి రామాంజనేయులు పేర్కొన్నారు. అంధుల లిపిప్రదాత లూయి బ్రెయిలీ 217వ జయంత్యోత్సవాలను పురస్కరించుకొని పులివెందుల పట్టణం ముద్దనూరురోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామాంజనేయులు, నక్కలపల్లి కొండారెడ్డి మిత్రబృందంతో కలిసి లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. అనంతరం బ్రెయిలీ జన్మదినోత్సవ కేక్ కట్ చేసి, దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా దొమ్మర నంద్యాల హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులను 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు.



అనంతరం ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం కు చెందిన బానియన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ రాజేశ్వరిని ప్రముఖులు దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ప్రముఖ సంఘసేవకులు రాజేశ్వరి, నక్కలపల్లి కొండారెడ్డి, వారి మిత్రబృందం బలపనూరు రాజేశ్వర రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, సుజాత థియేటర్ ప్రొప్రైటర్ విజయమోహన్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

### రాష్ట్ర కన్వీనర్ షేక్ దస్తగిరి




కడప మేజర్ న్యూస్ : కడప నగరం షాహి దర్బార్ కన్వెన్షన్ హాల్ నందు గురువారం ఈనెల 8వ తేదీన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరుగుతుందని రాష్ట్ర కన్వీనర్ దస్తగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సభ్యులు వివిధ జిల్లాల నుంచి హాజరై ముస్లిం సంక్షేమ అభివృద్ధి కొరకు ఇచ్చిన హామీలను రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో చర్చించుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్ కార్యాచరణ తీర్మానాలు ఉంటాయన్నారు. కూటం ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ఏమాత్రం నెరవేర్చలేదని వాటి అమలు కొరకై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ రాష్ట్రస్థాయి సమావేశానికి కార్యవర్గ సభ్యులందరూ హాజరై కావాలని కోరారు.

## మలబార్ గ్రూప్ చారిటీ..ఉచిత మైక్రో లెర్నింగ్ సెంటర్లు ప్రారంభం



కడప టౌన్, మేజర్ న్యూస్:–మలబార్ గ్రూప్ చారిటీ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ,నిరుపేద ప్రాంతాల పిల్లల విద్యాభివృద్ధి లక్ష్యంగా ఫ్రీ ట్రైనింగ్ సెంటర్ల పేరిట ఉచిత మైక్రో లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ ప్రతినిధులు కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా ఇప్పటికే 1400కి పైగా మైక్రో లెర్నింగ్ సెంటర్లు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 25 మైక్రో లెర్నింగ్ సెంటర్లు కొనసాగుతుండగా, అందులో భాగంగా కడప జిల్లాలో 4 మైక్రో లెర్నింగ్ సెంటర్లను శనివారం ప్రారంభించారు.కడపలోని బాలాజీ నగర్, తారక రామ నగర్, ఏ.ఎస్.ఆర్ నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేదల కోసం ఈ ఉచిత ట్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ స్టోర్ హెడ్ లెసన్ సత్యన్, మార్కెటింగ్ మేనేజర్ ఇషాక్ బాషా, మలబార్ గ్రూప్ చారిటీ సంస్థ ఆర్థిక సహకారంతో తనల్ సంస్థ నుంచి జోనల్ హెడ్ మనోహర్ బాబు పాల్గొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వారి నైపుణ్యాలను పెంపొందించేలా ప్రత్యేక శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.టిడిపి నగర అధ్యక్షుడు లయన్ పి.మన్సూర్ అలీ ఖాన్ మాట్లాడుతూ“ఏ పిల్లవాడు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో మలబార్ సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమన్నారు.48వ డివిజన్ ఇంచార్జ శివా రెడ్డి,ప్రశాంత్ కుమార్ (లాయర్), ప్రవీణ్, నాగేశ్వరి, అఖిల, ఆదిలక్ష్మి, నాగ లక్ష్మి (అంగన్వాడీ టీచర్),పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



కడప టౌన్, మేజర్ న్యూస్ :–స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఆంధ్రప్రదేశ్ గ్రామ సర్వేయర్ల సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. నూతన జిల్లా కమిటీను ఎన్నుకోవడం జరిగింది. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రిసర్వే ప్రాజెక్ట్ నందు కష్టపడి పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లను ఇతర సచివాలయ సర్వేలు నుండి మినహాయింపు చేయాలని డిమాండ్ చేశారు.,భూ సర్వే చేస్తున్న సర్వేయర్లను ఇతర పనులకు ఇబ్బంది పెట్టకుండా చూడాలని కోరారు.గ్రామ సర్వేయర్ల మీద ఉన్న రీ సర్వే ,ఎఫ్ లైన్, ఆన్లైన్ సబ్ డివిజన్ మొదలగు పనుల వత్తిడి , రిసర్వే నకు సరిపడా సమయం కేటాయించాలని విన్నవించారు.భూ సర్వే, భూమి రికార్డుల శాఖ నందు దాదాపు 97 శాతం మంది డిప్లమో సివిల్ ఇంజనీరింగ్ ఆ పై విద్యార్హత ఉన్నది , కేడర్ యొక్క కనీస అర్హత ను ఐటి నుండి డిప్లమా గా మార్చాలని కోరారు.పెండింగ్ లో ఉన్న మెడికల్ రీయింబర్స్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు

## బద్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు చెక్కు పెట్టిన సీఐ లింగప్ప



**బద్వేల్ మేజర్ న్యూస్.** బద్వేల్ పట్టణంలో గత పది సంవత్సరాలు కిందట ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రధాన రహదారుల గుండా ప్రయాణించే ప్రయాణికులకు వాహనదారులు కనబడకుండా ఉండటముతో బద్వేల్ నాలుగు రోడ్లు కూడా నెలలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా తీవ్రతంగా ఉండేది ఎంతోమంది సర్కిల్ ఇన్స్పెక్టర్లు విధులు నిర్వహించినప్పటికీ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించలేక పోయారు. ప్రస్తుతం బద్వేల్ పట్టణానికి అర్బన్ సిఐగా పదవి బాధ్యతలు చేపట్టిన అర్బన్ సీఐ లింగప్ప బద్వేల్ పట్టణంలో ట్రాఫిక్ తీవ్రత గుర్తించి వాహనదారులు ప్రజలు ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు గురికాకుండా ఉండాలని ప్రణాళిక బద్ధంగా రూపకల్పన చేసి ఉన్నత అధికారులకు బద్వేల్ పట్టణంలో ట్రాఫిక్ వల్ల ఇబ్బందులను వివరించడంతో వారి ఆదేశాల మేరకు లక్షలాది రూపాయలు వేచించి నూతనముగా ప్రధాన నాలుగు రోడ్లలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయించడంతో చాలావరకు ట్రాఫిక్ సమస్య తీవ్రత తగ్గిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రధాన రహదారులు వెంబడి ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలబడముతో ఆ రోడ్డున ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటోలు షాప్ ముందు ఎక్కువగా నిలబడడంతో విధి లేని పరిస్థితులు ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆర్టీసీ బస్సులు లను రోడ్డుకు అడ్డంగా నిలబడి ఉండడంతో వెనక వాహనాలు నిలబడి ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నదని ఈ విషయంపై అర్బన్ సీఐ లింగప్ప దృష్టి సారించాలని పరువు ప్రజలు కోరుకుంటున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు సిఐ లింగప్ప పోలీస్ సిబ్బంది చొరవ తీసుకొని ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు పోలీస్ శాఖ వారిని అభినందించారు.

# క్రికెట్ పోటీలకు సిద్ధమవుతున్న భాకరాపేట ఎన్టీఆర్ గ్రౌండ్

### ఓపెన్ టోర్నమెంట్ క్రికెట్ పోటీలు సంక్రాంతి సంబరాలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తో భాకరాపేట ఎన్టీఆర్ గ్రౌండ్ నందు త్వరలో జరగబోవు బిపిఎల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ కు గ్రౌండ్ను సిద్ధం చేస్తున్న మేనేజ్మెంట్ కమిటీ జిల్లా నుండి ప్రతి క్రికెట్ టీములు పాల్గొని ఎంట్రీ ఫీజు చెల్లించి తమ యొక్క జట్టు పేరు నమోదు చేసుకోవాలని మేనేజ్మెంట్ కమిటీ తెలిపారు మొదటి బహుమతి లక్ష రూపాయలు రెండవ బహుమతి 50వేల రూపాయలు మూడో బహుమతి 15 వేల రూపాయలు గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈనెల ఏడవ తేదీ నుండి మ్యాచ్ లు ప్రారంభమవుతాయని ఆరవ తేదీ ఎంట్రీ ఫీజు కు చివరి గడువు అని వారు తెలిపారు మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో భాకరాపేట సచివాలయం దగ్గర ఎన్టీఆర్ గ్రౌండ్ నందు మ్యాచ్ లు జరుగుతాయని ప్రతి ఒక్కరూ పాల్గొని క్రికెట్ మ్యాచ్ లను తిలకించవలసిందిగా కోరడమైనది సమాచారం కోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు శీను నాయుడు : 8074504481, రెడ్డయ్య నాయుడు,9177243628, రామకృష్ణ నాయుడు,8309327684 పై తెలిపిన ఫోన్ నెంబర్లు కు ఫోన్లో గాని నేరుగా వచ్చి గాని మీయొక్క జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని ఎంట్రీ ఫీజు చెల్లించాలని మేనేజ్మెంట్ కమిటీ తెలపడం అయినది.

# రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి



**రాయచోటి, మేజర్‌న్యూస్ :** రాయచోటి కేంద్రంగా 14 మండలాలను కలుపుకొని రాయచోటి నీ ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని అఖిలపక్ష కమిటీ డిమాండ్ చేసింది. రాయచోటి ఎన్జీవో హోమ్ లో ఆదివారం ఉదయం అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశమై అన్నమయ్య జిల్లా మూడుముక్కలైన తర్వాత రాయచోటికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడారు. మూడున్నర సంవత్సరాలు పాటు జిల్లా కేంద్రంగా కొనసాగిన రాయచోటి భవిష్యత్తును ప్రభుత్వం ఎటూ కాకుండా అగమ్య గోచరంగా చేసిందని రాయచోటికి జరిగిన ఘోరమైన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. రాయచోటిలో ఇప్పటికే కలెక్టర్ ఆఫీసు బంగ్లా ఎస్పీ ఆఫీసు బంగ్లా లతోపాటు సుమారు 70 రకాల ఆఫీసులు ఏర్పాటు చేయడం జరిగిందని వీటన్నిటి కోసం కోట్లాది రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టిందని అంతేకాకుండా జిల్లా కేంద్రం ఉందని భరోసాతో అన్ని వర్గాలు రంగాల ప్రజలు గ్రామాలలో ఆస్తులు సైతం అమ్ముకొని రాయచోటి కేంద్రంలో నివాసాలు కొనుగోలు చేయడం స్థలాలు కొనుక్కోవడం జరిగిందని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రజలందరికీ కూడా తీరని అన్యాయం జరిగిందని అఖిలపక్ష కమిటీ విమర్శించింది. గత ఎన్నికల సందర్భంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా కొనసాగిస్తామని స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడంతో ప్రజలు నమ్మారని అన్నారు. రాయచోటి ప్రజల అభిప్రాయం తీసుకోకుండానే సుదూర ప్రాంతంలో ఉన్న మదనపల్లెలో రాయచోటిని విలీనం చేయడం ఈ ప్రాంత వాసులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దడానికి రాయచోటి కేంద్రానికి సమీపంలోనే ఉన్న కడప జిల్లాలోని సుండుపల్లి వీరబల్లి చక్రాయపేట మదనపల్లి జిల్లాలోని కేవీ పల్లి కలకడ గుర్రంకొండ పెద్దమండెం అనంతపురం జిల్లాలోని ఎన్ పి కుంట మండలాలతోపాటు రాయచోటి నియోజకవర్గం లోని గాలివీడు చిన్నమండెం సంబేపల్లి లక్కిరెడ్డిపల్లి రామాపురం మండలాల తోపాటు 14 మండలాలను రాయచోటి కేంద్రంతో ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని అఖిలపక్ష కమిటీ నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ మండలాలన్నీ కూడా రాయచోటికి కేవలం 30 కిలోమీటర్ల లోపు దూరంలో ఉన్నాయని ఈ మండలాల ప్రజలందరూ కూడా అన్ని రకాల పనులకు ఇతర అవసరాలకు రాయచోటిని ఆశ్రయిస్తుంటారని భౌగోళికంగా కూడా శేషాచల అటవీ ప్రాంతానికి పడమటి ప్రాంతానికి ఈ మండలాలు చెందుతాయని వారన్నారు. ఈ సమావేశంలో భారత న్యాయవాదుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓ పి టి ఆర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ రామాంజనేయులు లోక్సత్తా గిరిబాబు యాదవ్ ఏఐఎస్ఎఫ్ కోటేశ్వరరావు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ విశ్వనాథ్, రజక సంఘం శ్రీనివాసులు రమేష్ రమణ ఎంఐఎం పార్టీ ఎం ఖాదర్ బాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నై కృష్ణ లంబాడి సంగం శంకర్ నాయక్ ఎస్ టి యు నాయకులు వై విశ్వనాథరెడ్డి హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రెడ్డి అప్ప రెడ్డి కాంగ్రెస్ పార్టీ మన్సూర్ అలీ ఖాన్ ఎం వెంకటరమ జనసేన పార్టీ రియాజ్ ఎలక్ట్రికల్ అసోసియేషన్ అస్లాం సహారా వెల్ఫేర్ అసోసియేషన్ అఫ్తాబ్ ఐ ఏ ఎల్ న్యాయవాదులు డి నాగమణి నిరంజన్ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు యుగంధర్ కె విక్రమ్ ఆర్ అమీర్ భాష బహుజన రక్షణ సమితి నాయకులునాగార్జున ఉపాధ్యాయులు రెడ్డన్న ఎస్ జనార్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు 6 న ఉద్యమ కార్యాచరణ సమావేశం ఈనెల ఆరవ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు పట్టణ ప్రముఖులతో పాటు అఖిలపక్ష కమిటీ నాయకులను రాయచోటి అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద సమావేశపరిచి 14 మండలాల తో కలిపి రాయచోటిని ప్రత్యేక జిల్లా గా ఏర్పాటు చేయాలని ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని అఖిలపక్ష కమిటీ నాయకులు తెలిపారు.

# వాల్మీకుల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించండి

### అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్:** వాల్మీకుల న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చడానికి వాల్మీకి ముద్దు బిడ్డ,అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ద్వారా సాధ్యమని వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూలకుంట్ల హరిబాబు ఆకాంక్షించారు.మ్రొక్కులు తీర్చుకోవడానికి ప్రముఖ శక్తిపీఠం శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయానికి అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ విచ్చేశారు.ఈ సందర్భంగా బోయకొండ వద్ద రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ నాయకులు ఘనస్వాగతం పలికారు.దుశ్శాలువతో సన్మానించి,పూల బోకేలు అందించి,పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వాల్మీకి చిరకాల ఆకాంక్షలు నెరవేర్చడానికి పార్లమెంటు సభ్యులుగా మీవంతు కృషి చేయాలని అభ్యర్థించారు.వాల్మీకుల దశాబ్దాల కోరిక అయినటువంటి ఎస్టీ జాబితా పునరుద్ధణ అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించాలన్నారు.వాల్మీకులకు అన్నివిధాలా అండగా ఉంటామని,వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.అనంతరం ఆయనతోపాటు శ్రీబోయకొండ గంగమ్మ దర్శనానికి వెళ్ళారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ వాల్మీకి ధర్మసమాజ్ అధ్యక్షులు మేకల విజయ్ మోహన్,గంపల గంగరాజు,టైలర్ శీన,హరి,మహేష్,లక్ష్మన్న,నిమ్మనపల్లె రమణ,రవి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కడపలో ఘన సత్కారం అందుకున్న గంగనపల్లి వెంకటరమణ




**నందలూరు మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ ఆదివారం కడపలో ఘన సత్కారం అందుకున్నారు.వైయస్సార్ కడప జిల్లాకు చెందిన మహాకవి స్వర్గీయ వైసివి రెడ్డి ( యమ్మనూరు చిన్న వెంకటరెడ్డి ) శత జయంతి వేడుకల సందర్భంగా సిపి బ్రౌన్ గ్రంథాలయంలో ఆదివారం వై.సి.వి. రెడ్డి శత జయంతి ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు.వై.సి.వి. రెడ్డి సమగ్ర సాహిత్యంలోని "మేనక" అనే పద్యకావ్యంపై గంగనపల్లి వెంకటరమణ పరిశోధనాత్మక వ్యాసం రాశారు. వంద వసంతాల వై.సి.వి. అనే పేరుతో నిర్వహించిన ఈ సభలో గ్రంథాన్ని ఆవిష్కరించారు.వైసిపి రెడ్డి కుమారులు ప్రతాపరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ పురుషోత్తమ రెడ్డి, సిపి బ్రౌన్ గ్రంథాలయ సహాయ పరిశోధకులు డాక్టర్ చింతకుంట శివారెడ్డి, వైసివి రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సాహితీవేత్తలు, పరిశోధకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నేటి నుండి ఆధార్ ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని సంబేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, రౌతు కుంట విలేజ్ సెక్రటేరియట్ లలో నేటి నుండి జనవరి 9వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. జనవరి 5, 6, 7 తేదీలలో సంబేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8,9 తేదీలలో రౌతు కుంట సెక్రటేరియట్ నందు ఆధార్ నమోదు చేస్తారన్నారు. ఆధార్ కేంద్రాలలో సున్న నుండి ఆరు సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు కొత్త ఆధార్ జారీ చేయుట, రెండున్నర సంవత్సరాల నుండి 15 సంవత్సరముల వారికి వేలిముద్రలు అప్డేట్ చేయుట, ఆధార్ కార్డు నందు చిరునామా ఫోటో మార్పు చేయుట, ఆధార్ కార్డు నందు ఫోన్ లింక్ చేయుట వంటి సేవలు అందజేయనున్నట్లు తెలిపారు. మండలంలోని అంగన్వాడీ సెంటర్లు కళాశాలలు స్కూల్లోని పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నేడు యధావిధిగా (పీజీఆర్ఎస్) ప్రజాసమస్యల పరిష్కార వేదిక

### అర్జీలపై సమాచారానికి కాల్ సెంటర్ నెంబర్ 1100ను సంప్రదించాలి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రజల నుంచి వారి సమస్యలను స్వీకరించి,వాటిని పరిష్కరించేందుకు నేడు అనగా సోమవారం ఉదయం 10 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లితో పాటు గ్రామ,మండల,డివిజన్ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా మీకోసం.ఏపీ.జీఓవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని,వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల యొక్క ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు 1100 నెంబరుని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత గ్రామ,మండల,డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు.మండల,డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రావాలని సూచించారు.

# పీలేరులో ఆగని భూకబ్జాలు..

### అడ్డుకున్న బాధితులపై దాడులు - దాడికి పాల్పడిన 9 మందిపై పోలీసులకు ఫిర్యాదు

**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పట్టణంలో భూకబ్జాల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. అన్నమయ్య జిల్లా పీలేరు మండలం ముడుపులు వేముల పంచాయతీలో ఉన్న సెటిల్మెంట్ భూమి సర్వే నెంబర్ 483, భూమితోపాటు ఆనుకొని ఉన్న బంజరు భూమిపై శనివారం రాత్రి హిటాచి వాహనంతో కొంతమంది భూకబ్జాదారులు చదును చేయడానికి ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న కుప్పాల రెడ్డి సుబ్రమణ్యం కుప్పాల ద్వారక ఘటన స్థలం వెళ్లి అడ్డుపడడంతో వివాదం చెలరేగింది. మద్యం మత్తులో ఉన్న భూకబ్జాదారులు కర్రలతో, రాళ్లతో దాడికి పాల్పడి గాయపరిచినట్లు తెలిపారు. బాధితులకు రక్త గాయాలు, మొద్దు గాయాలు కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు కూడా వారు తెలిపారు.ఎన్నో ఏళ్ల నుండి భూమి మా ఆధీనంలో ఉందని దానికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా ఉన్నాయని దానికి సంబంధించిన సెటిల్మెంట్ భూమి మా ఆధీనంలో ఉన్న బంజర భూమిపై భూ ఆక్రమణకు పాల్పడ్డారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.కొద్దిరోజులు ఆగండి అధికారంలోకి వస్తే ఒక్కరొక్కరి కథ తేల్చేస్తామంటూ



బెదిరింపులకు పాల్పడ్డారని బాధితులు నిరూపించారు.రాత్రి 11 గంటలకు జరిగిన ఈ ఘటన వెంటనే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అర్ధరాత్రి ఘటనా స్థలం చేరుకున్నారు. దాంతో వాహనంతో సహా భూకబ్జాదారులు పరారయ్యారు.జరిగిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

# అక్కడ ఉన్నది కాలం చెల్లిన వాహనాలు

### పనికిరాని 108 వాహనాలపై ఉద్యోగుల అవగాహన కార్యక్రమం



కడప జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్;పాత రిమ్స్ ఆవరణయందు ఉంచిన సిరప్ 108 అంబులెన్సులా వద్ద 108 ఉద్యోగులు ప్లకార్డులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ పాత రిమ్స్ ఆవరణయందు గత 15 సంవత్సరాలక నుండి పనిచేసి, కొత్త వాహనాలు మంజూరు చేసిన తరువాత కాలం చెల్లిన అంబులెన్స లు ఉంచడం జరిగిందని, ఈ వాహనాలు మనుగడలో లేవని, వాటిని సేవలలో ఉన్న వాహనాలుగా చాలామంది అపోహ పడుతున్నారని ,కడప జిల్లాలో 36 మండలాలకు 39 అంబులెన్సులు సేవలు అందిస్తున్నాయని, ఈ పాత రిమ్స్ ఆవరణలో ఉన్నవి స్క్రాప్ వెహికల్స్ అని అవి సేవలలో ఉపయోగించలేమని అని 108 సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయాన్ని కడప ప్రజలు, అధికారులుగమనించాలని, అత్యవసర సేవలకు ఈ వాహనాలు పనికిరా వని, కావున కావున ప్రతి ఒక్కరూ గమనించి సహకరించాలని 108 సిబ్బంది తెలియజేశారు.

# రైతు బజార్‌ను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి



**బద్వేల్ , మేజర్‌న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని సిద్ధం రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేశారురైతు బజార్ కేంద్రాన్ని ఆదివారం పరిశీలించి వసతులపై ఆరా తీసిన మున్సిపల్ కమీషనర్ నరసింహ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం అన్ని విధాల అభివృద్ధి చెందినదని వాటికి అనుగుణంగా ప్రత్యేకంగా రైతులు మరియు వ్యాపారుల కోసం బద్వేల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో కొద్ది భాగములు రైతు బజార్ కేంద్రశీ సముదాయాలనునిర్మించారన్నారు. కాబట్టి రైతులు మరియు వ్యాపారులు వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపార కార్యకలాపాలు చేసుకొని మీ వ్యాపార అభివృద్ధి చెందుకునేలా ప్రయత్నించాలన్నారు. వ్యాపారాలు నిర్వహించే రైతు బజార్ నందు పరిశుభ్రతను పాటించాలని తెలిపారు ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకూడదని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యాపారస్తులతో ప్రత్యేకంగా పలు సూచనలు ఇస్తూ వ్యాపారస్తులందరూ కలిసిమెలిసి వ్యాపారాలు నిర్వహించుకోవాలని నాని సందర్భంగా వారికి తెలిపారు.

# యన్ యన్ యస్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




పోరుమామిళ్ల మేజర్ న్యూస్.పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని జాతీయ సేవా పథకం విభాగం - 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో కొండుగారిపల్లె గ్రామంలో యన్ యస్ యస్ స్పెషల్ క్యాంపు మూడవ రోజులో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఓ.అనూష హాజరై గ్రామంలోని పలువురు వృద్ధులకు, పెద్దలకు, పిల్లలకు వొళ్ళు నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, జలుబు, దగ్గు వంటి వాటికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యన్ యస్ యస్ వాలంటీర్లు శివ, సాయిరాం, నంద కిశోర్, అజయ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గింపు - ప్రజలపై భారం తొలగింపు

## జగన్ అరాచక పాలన నాశనం - ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాం

## చంద్రబాబు దూరదృష్టితో - రాష్ట్రం అభివృద్ధి బాటలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..

కమలాపురం మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం దృఢమైన అడుగులు వేస్తోందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, ఆదివారం కమలాపురం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరాలోచనతోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందన్నారు, చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట కోసం ఎంతటి కష్టాలైనా ఎదుర్కొంటూ పని చేసిన నాయకుడని, అలాంటి అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రిగా ఉండటంతోనే రాష్ట్రం మళ్లీ పురోగతి బాట పట్టిందన్నారు, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి, వాటిని పెంచకపోగా తగ్గించిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కిందన్నారు, గత వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని పూర్తిగా గందరగోళం చేసి, మిగులు విద్యుత్ ఉన్నప్పటికీ కొరత చూపించి అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి కమిషన్ల కోసం ప్రజలపై భారాలు మోపారని ఆరోపించారు, దాదాపు లక్షా 26 వేల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై పడాల్సిన 4,400 కోట్ల రూపాయల భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ సంస్కరణలు చేపట్టిందన్నారు, ట్రూ ఆఫ్ స్థాయి నుంచి ట్రూ డౌన్ స్థాయికి తీసుకొచ్చి, విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.5.19 నుంచి రూ.4.70కి తగ్గించడంతో ప్రజలకు ఊరట కలిగిందన్నారు, కమిషన్లకు తావులేకుండా ప్రజలకు తక్కువ ధరకే విద్యుత్ అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు, అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తూ ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి రూ.6 కోట్ల నిధులు మంజూరు చేయించారని, వాటితో మౌలిక సదుపాయాల పనులు చేపట్టామని చెప్పారు, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఉల్లి రైతుల నష్టాలను తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా రూ.100 కోట్ల నిధులు విడుదల చేశారని, అందులో కమలాపురం నియోజకవర్గానికి



మాత్రమే రూ.11 కోట్లు అందించగలిగామని తెలిపారు, అన్న క్యాంటీన్లను నిర్వీర్యం చేసిన గత వైసీపీ పాలనకు భిన్నంగా, ఇప్పుడు మళ్లీ అన్న క్యాంటీన్లను ప్రారంభించి పేదల ఆకలి తీర్చుతున్నామన్నారు, కమలాపురం, చెన్నూరులో అన్న క్యాంటీన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు, కమలాపురం రైల్వే ఫ్లైఓవర్ టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని, అలాగే మూడు రోడ్ల కూడలి నుంచి పాగేరు వరకు ప్రధాన రోడ్డుకు తారు రోడ్డు వేస్తున్నామన్నారు, సర్వరాయ సాగర్ ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే లక్ష్యంగా నిధులు కేటాయించామన్నారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకోవాలనే సంకల్పంతో చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని, స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశగా కూటమి ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు వెళ్తోందన్నారు, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై అవగాహన లేని వారు చేస్తున్న ఆరోపణలను ప్రజలు గుర్తించాలన్నారు, కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబం అభివృద్ధి అభివృద్ధి చెంది రాష్ట్ర అభివృద్ధి చెందడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ప్రజలు కూడా కూటమి ప్రభుత్వాన్ని నమ్ముతున్నారన్నారు, జగన్ రెడ్డి వైసీపీ నాయకులు చేసే ఆరోపణలు ప్రజలు పట్టించుకోరని ప్రజలు అభివృద్ధి కావాలని కోరుకుంటున్నారని, వైసిపి నాయకులను నమ్మే పరిస్థితులలో రాష్ట్ర ప్రజలు లేరన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# సుశీల్ ఫౌండేషన్ సహకారంతో కులదీప్ హాస్పిటల్ ఉచిత మెడికల్ క్యాంప్

### 140 మందికి ఉచిత వైద్య సేవలు - ప్రజల నుంచి విశేష స్పందన



**కమలాపురం మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర స్వామి గుడి కాంపౌండ్, రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగా ఏటీఎం పక్కన ఆదివారం సుశీల్ ఫౌండేషన్ సహకారంతో కడపకు చెందిన కులదీప్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో మొత్తం 140 మంది ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు, ఈ ఉచిత మెడికల్ క్యాంపులో డాక్టర్ ఎస్. కులదీప్ పాల్గొని చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలతో పాటు జలుబు, ఆయాసం, తుమ్ములు, ముక్కులో గాలి ఆడకపోవడం, ముక్కుకళ్ల దురద, పొడి దగ్గు వంటి వ్యాధులకు ఉచితంగా చికిత్స చేసి అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేశారు, ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. కులదీప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు, ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించి చికిత్స తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తీవ్రతరంగా మారకుండా నివారించవచ్చని సూచించారు, మరింత చికిత్స అవసరమైన వారు కడపలోని కులదీప్ హాస్పిటల్‌కు వచ్చి సంప్రదించవచ్చని తెలిపారు, అలాగే సుశీల్ ఫౌండేషన్ ఫౌండర్ సుశీల్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పరిరక్షణే తమ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కులదీప్ హాస్పిటల్ సహకారంతో ఈ ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించామని తెలిపారు, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు..

# కూటమి పాలనపై ప్రజలు అసంతృప్తి


### వైసిపి సంయుక్త కార్యదర్శి మాడిశెట్టి శివ



**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని టిడిపి కూటమి పాలన పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాడిశెట్టి శివ అన్నారు. ఆదివారం వేంపల్లెలోని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డిని ఆయన కలిశారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని, ఎన్నడూ లేని విధంగా తయారైందన్నారు. రైతులకు సంబంధించి వీరిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చర్చించారు. అలాగే సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని చెప్పుకోవడం హాస్యాస్పదం అని, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, 50 ఏళ్లకు పెన్షన్ ఇవన్నీ అమలుకు ఇంకా నోచుకోలేదన్నారు. అప్పుడే సూపర్ హిట్ అని కూటమి నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందితే, ఆ రంగాలను ప్రస్తుత ప్రభుత్వం నీరుగార్చారన్నారు. చంద్రబాబు చెప్పేది ఒకటి చేసేది మరోకటి, దీనిపై సొంత డప్పు వాయించుకోవడం తప్ప మరోకటి లేదన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
సోమవారం
05 జనవరి 2026

## నిఖా వేడుకలలో ఎస్ఈఈసి సభ్యులు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** రాయచోటి పట్టణంలోని రాజధాని కళ్యాణమండపంలో షేక్ బాబ్జి షేక్ మస్తాన్ నికా వేడుకలలో పాల్గొన్న స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సంబేపల్లి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి. ఆదివారం దేవపట్లకు చెందిన షేక్ సాబ్జాన్ కూతురు నికా వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మైనారిటీ నాయకుడు షేక్ బాబ్జి ఆహ్వానం మేరకు నికా వేడుకలకు హాజరయ్యారు. వారిచ్చిన అతిథ్యాన్ని స్వీకరించారు.

## ఈస్ట్ కోస్ట్ రైల్వే స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి



నందలూరు మేజర్‌న్యూస్ : విశాఖపట్టణం నందు ఈస్ట్ కోస్ట్ రైల్వే ఆధ్వర్యంలో జరిగిన రైల్వే స్టాండింగ్ అధ్యయన కమిటీ పర్యటన సమావేశం నందు రాజ్యసభ సభ్యులు రైల్వే స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంపీ మేడా రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎంపీ రైల్వే ప్రయాణికుల సౌలభ్యం గురించి ప్రస్తావిస్తూ ప్రస్తుతం ఉన్న రైళ్ళకు గత చాలా సంవత్సరాల నుండి పాత బోగీలు ఉండడం వలన దూర ప్రయాణం చేసే ప్రయాణీకులకు అసౌకర్యంగా ఉండడం, శబ్దం రావడం వంటి వాటి వలన ఎంతో ఇబ్బంది పడుతున్నారని కావున పాత బోగీల స్థానంలో నూతన బోగీలను ఏర్పాటు చేయాలని కోరారు.

## నకిలీ పత్రాలు సృష్టించి.. దర్జాగా భూకబ్జా

### న్యాయం చేయాలంటూ కలెక్టర్ కార్యాలయం చుట్టూ బాధితులు ప్రదక్షిణలు

### స్పందించని రెవెన్యూ అధికారులు.. సీఎం, డిప్యూటీ సీఎం న్యాయం చేయాలని వేడుకోలు



**ఓబులవారిపల్లి మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో అధికారుల అండదండలతో రెండు తరాలుగా తమ ఆధీనంలో ఉన్నటువంటి భూమిని కొందరు భూ కబ్జాదారులు నకిలీ పత్రాలు సృష్టించి దర్జాగా భూ కబ్జాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయం చేయాలని బాధితులు రెవెన్యూ కార్యాలయం చుట్టూ, జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లినప్పటికీ ఫలితం శూన్యం. వివరాల్లోకి వెళితే రాజంపేట డివిజన్ కేంద్రంలోని ఓబులవారిపల్లి మండల కేంద్రంలోని కటిక వారి పల్లె గ్రామంలో సర్వే నెంబర్ 220 ఏ ఎకరా 30 సెంట్లు భూ కబ్జాకు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెండు తరాలుగా అరిగెల ఈశ్వరయ్య, అరిగెల చెంగమ్మ,అరిగెల వెంకటమ్మ,అరిగెల లక్ష్మమ్మ పేరిట అనుభవంలో ఉండడంతో ఇందులో ఉలవ, మామిడి చెట్లు నాటి కంచె నాటారు. ఈ భూమి లోనే అరిగిన చిన్న సుబ్బయ్య మృతి చెందగా18 ఏండ్ల క్రితం సమాధి చేశారు. ఇంకా ఏడు మంది మృతి చెందగా వారి సమాధులు కూడా ఇందులో ఉన్నాయి. ఈ నేపద్యంలో శివ శంకరాపురం కు చెందిన ఓ వ్యక్తి నకిలీ అనుభవం సర్టిఫికెట్ తో, అక్రమ ఆన్లైన్ చేసుకుని ఇది తమ భూమి అంటూ దౌర్జన్యానికి పాల్పడుతున్నట్లు బాధితులు మీడియాను ఆశ్రయించి వివరాలను వెల్లడించారు. దీంతో అనుభవంలో ఉన్నటువంటి మేమందరం షాక్ కు గురి కావడం జరిగిందన్నారు. భూ కబ్జా దారులతో కలిసి రెవిన్యూ సిబ్బంది కుమ్మక్కు అయ్యి తమకు అన్యాయం చేశారని ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్ దృష్టికి పలుమార్లు తీసుకు వెళ్లినప్పటికీ ఎవరు స్పందించలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తమకు న్యాయం చేయాలని, వారి పొలంలో నిలబడి వినాదాలు చేశారు.

# మార్చి 25,26న మిట్స్ వర్శిటీలో అశ్వ -2026 టెక్నో పెస్ట్

### ఘనంగా వెబ్ సైట్,ప్రమోషనల్ పోస్టర్స్ ఆవిష్కరణ- హాజరైన ఛాన్సులర్ డాక్టర్ యన్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు అశ్వ 2026 - జాతీయస్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ వెబ్ సైట్ మరియు ప్రమోషనల్ పోస్టర్లను ఆదివారం యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ యన్.విజయ భాస్కర్ చౌదరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా యూనివర్సిటీ నందు నిర్వహించే ఈ ఫెస్ట్ లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్,కల్చరల్ మరియు స్పోర్ట్స్ విభాగాలలో నిర్వహిస్తున్నామని, 2026 సంవత్సరం మార్చి 25,26వ తేదీలలో రెండు రోజులపాటు ఈ పోటీలను నిర్వహిస్తామని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఇందులో జాతీయ స్థాయిలో డిప్లొమా,ఇంజనీరింగ్,డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని,వివరాలు యూనివర్సిటీ అశ్వ వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. అశ్వ2కె. ఇన్ లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. మిట్స్. ఏసి. ఇన్ నందు పొందుపరిచామన్నారు. ఈ వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు మరియు పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని,ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని,ఈసారి కూడా సినీ నేపథ్య గాయకులు మరియు తారలు పాల్గొంటారని ఆయన అన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో - ఛాన్సలర్ యన్ ద్వారకనాథ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, అశ్వ - 2026 కన్వీనర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమాల్ బాషా,సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్-అడ్మిషన్స్ డాక్టర్ వి.మారుతీ ప్రసాద్,కో- కన్వీనర్స్ వై.ప్రదీప్ కుమార్,లక్ష్మిప్రీతీ,స్టూడెంట్ కో-ఆర్డినేటర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన వైఎస్సార్ టియుసి నాయకులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** ఇటీవల వైఎస్సార్ టియుసి బి.కొత్తకోట పట్టణ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో ఆదివారం తమ ఎంపికకు సహకరించిన స్థానిక శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ట్రేడ్ యూనియన్ బలోపేతానికి మరియు మండలంలో వైసిపిని బలోపేతం చేయడానికి కృషి చేయాలని నూతన కమిటీకి సూచించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనలు,సలహాలు మేరకు పనిచేస్తామని,ట్రేడ్ యూనియన్ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా తమ ఎంపికకు అన్నివిధాల సహకరించిన వైసీపీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు,బి.కొత్తకోట మాజీ ఎంపిపి పాగొండ ఖలీల్ అహ్మద్ ని సైతం ఘనంగా సన్మానించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన డిఎస్పి మహేంద్ర



ములకలచెరువు, మేజర్‌న్యూస్: ములకలచెరువు మండల కేంద్రంలోని క్రికెట్ గ్రౌండ్ లో ఆదివారం తంబళ్లపల్లి టిడిపి నేత కట్టా దొరస్వామి నాయుడు ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను మదనపల్లి డిఎస్పి మహేంద్ర ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ మనిషికి క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో ఉండాలని, అప్పుడే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. అనంతరం తొలి బాల్‌ను బాట్‌తో ఆడి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నేత కట్ట దొరస్వామి నాయుడు మాట్లాడుతూ ఈ క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 100116, రెండవ బహుమతి 50116 రూపాయలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలచెరువు మండల కన్వీనర్ సిద్దప్ప, నాగరాజు యాదవ్, వెంకటస్వామి, ప్రతాప్ నాయుడు, నాగేంద్ర, ఉమా శంకర్, క్రీడాకారులు నిర్వాహకులు కట్ట విజయ్ నాయుడు, ఇర్ఫాన్, వెంకీ, సాధిక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తాం


### ప్రభుత్వ మిగులు భూములను పేద ప్రజలకు పంపిణీ చేయాలి- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య డిమాండ్




బి.కొత్తకోట,మేజర్ న్యూస్: దేశ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని,రాష్ట్రంలో దాదాపు 40 లక్షల ఎకరాల మిగులు భూములు గ్రామీణ పేదలకు భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం బి.కొత్తకోట మండలంలో సీపీఐ శత వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాట సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జల ఈశ్వరయ్య మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి రెడ్డి ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో కోటి ఎకరాలకు పైబడి ఖాళీగా ఉన్న మిగులు పేదలకు పంపిణీ చేయాలని హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎనిమిది రోజులు ఆమరణ దీక్షలు చేపట్టారని తెలిపారు. భూ పోరాటాలు ఆందోళనలు సందర్భంగా ముగ్గురు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పోలీసులు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. సీపీఐ ఆవిర్భావం నుంచి దేశ వ్యాప్తంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి పేదలకు ఇంటి స్థలాలు,భూములు దక్కాయని తెలిపారు. పేదలకు దళితులకు సామాజిక న్యాయం జరగాలంటే భూములపై హక్కులు ఇవ్వాలని కోరారు. భూస్వాములు మరింత భూస్వాములు అవుతున్నారని,పేదవారు కూలీలుగా మిగిలి పోతున్నారని తెలిపారు. భూమి ఉపాధి,గౌరవంతో జీవించే హక్కుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. సామాజిక న్యాయం కావాలంటే విద్య,వైద్యం,ఉద్యోగాలలో వాటా కావాలని తెలిపారు. ప్రాజెక్టులు,పరిశ్రమలు కోసం భూములు తీసుకుంటున్న రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని,ప్రజా ఉద్యమాలను పోలీసులు చేత అణచివేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ ఆపాలని,పిపిపి పద్దతీలో కాకుండా ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నడపాలని డిమాండ్ చేశారు. అటవీ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పడానికే మావోయిస్టులను చంపుతున్నారని ఆరోపించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులకు మిగులు భూములు ఇవ్వకుండా కార్పొరేట్లకు వేల ఎకరాలు దోచిపెట్టడం దుర్మార్గమన్నారు. భూమిలేని పేదలకు భూమి ఇవ్వడం దానం కాదని రాజ్యాంగబద్ధమైన హక్కు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు,ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి చిన్నం పెంచలయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కేశవరెడ్డి,సత్యసాయి జిల్లా కార్యదర్శి కదిరప్ప,సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్,సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి,సాంబశివ,మురళి,టి.ఎల్ వెంకటేష్,సిద్దిగాళ్ల శ్రీనివాసులు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి,మండల కార్యదర్శి జి.రఘునాథ్ ఎం.అష్రఫ్అల్లీ,పి.నారాయణస్వామి,ఎస్.సలీం బాషా,బి.వేణుగోపాల్ రెడ్డి,గంగులప్ప,హబీబ్,శంకర,లక్ష్మన్న,అనిల్,రవణప్ప,జి.నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కానగూడూరు ఎంపీటీసీ కుటుంబ సభ్యుడి మరణం

### భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలం కానగూడూరు ఎంపీటీసీ సోదరుని కుమారుడు సుబ్బనారాయణ అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందడం పట్ల మైదుకూరు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ శెట్టిపల్లె రఘురామి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సుబ్బనారాయణ మరణ వార్త తెలుసుకున్న రఘురామి రెడ్డి,ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లారు. అక్కడ సుబ్బనారాయణ భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోవడం బాధాకరమని, పార్టీ పరంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కానాల జయాచంద్ర రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, నాయకులు సానేపల్లె కిరణ్ రెడ్డి, కామనూరు సురేంద్ర పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుక... వృద్ధాశ్రమంలో అన్నదానం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండల పరిధిలోని ములపాకు సమీపంలో ఉన్న పునీత లారెన్స్ వృద్ధాశ్రమంలో ఆదివారం రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి కుమార్తె దుగ్గిరెడ్డి శశికళ పుట్టినరోజును పురస్కరించుకుని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు భోజనం అందజేశారు. అనంతరం వృద్ధులతో కొంత సమయం గడిపి, వారి ఆరోగ్య పరిస్థితులు, రోజువారీ అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధుల సేవలో పాల్గొనడం జీవితానికి సార్థకతనిస్తుందని శశికళ తెలిపారు.ఆశ్రమంలోని వృద్ధులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, పుట్టినరోజులు,శుభకార్యాలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆదర్శప్రాయమని అన్నారు. శశికళ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని ఆశ్రమ నిర్వాహకులు ప్రశంసించి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొర్రా యోగిశ్వర్ రెడ్డి, మద్ద శ్రీనివాసుల రెడ్డి,మధుసూదన్ రెడ్డి,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రుణాలు మంజూరు చేయాలి




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, మంజూరు చేసి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రుణాలు మంజూరు చేయాలని మాల మహానాడు జి ,చెన్నయ్య వర్గం, కడప జిల్లా అధ్యక్షులు జేష్ఠది భాస్కర్ కోరారు. ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2019 నుండి 2024 వరకు, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఏమాత్రం మంజూరు చేయలేదని, కనీసం కూటమి ప్రభుత్వమైన, పేద బడుగు బలహీన అనగారిన వర్గాలకు చేయూత నివ్వాలని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు, అందరూ కలిసి ఓట్లు వేస్తేనే ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిందని, అణగారిన వర్గాలకు తక్షణమే ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ మైనార్టీ కార్పొరేషన్, నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ఏడు సంవత్సరాలుగా వెనుకబడి, కార్పొరేషన్ నిధులు మంజూరు కాలేదని, ఏ ప్రభుత్వమైనా అణగారిన, వర్గాలను అనగ తొక్కుతూ వస్తున్నారు తప్ప, రాష్ట్రం లోని దళిత ప్రజలకు ఏ రకంగా ప్రయోజనం లేదని, కనీసం కూటమి ప్రభుత్వమైన, మంజూరు చేసి దళితుల పక్షపాతి అనిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధ్యక్షులు, బేరీ అహరోన్, ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు, జేష్ఠది మధు బాబు, ప్రొద్దుటూరు పట్టణ యూత్ ప్రెసిడెంట్, జాస్వర్, ప్రొద్దుటూరు గౌరవ అధ్యక్షులు, జేష్ఠది సన్న తదితరులు పాల్గొన్నారు.

## పేద రెడ్డి కుటుంబాలకు అండగా నిలుద్దాం

### అఖిల భారత రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో - రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి

ప్రొద్దుటూరు ,మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని పేద రెడ్డి కుటుంబాలకు అండగా నిలుద్దాం అని అఖిలభారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి లు పేర్కొన్నారు. ఆదివారం పొద్దుటూరు పట్టణంలోని మల్లెలమ్మ గుడి సమీపంలోని ఎన్ఎస్ఆర్ మినీ కల్యాణ మండపంలో అఖిలభారత రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు,మాట్లాడుతూ అన్ని కులాల కంటే ఈరోజు రెడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా, ఉన్నదని పంటలు పండక అప్పుల పాలవుతూ వారి పిల్లలను సరైన చదువులు చెప్పించుకోలేనటువంటి పరిస్థితుల్లో అల్లాడుతున్నారని అలాంటి పరిస్థితి నేడు ఏర్పడిందన్నారు వీరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి వీరిని ఆదుకోవాలని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అఖిల భారత రెడ్డి సంఘాన్ని అన్ని జిల్లాలలో కమిటీలు వేసి సంఘాన్ని బలోపేతం చేస్తామని మనకు కావలసిన అవసరాలను ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుని పోయి పరిష్కరించుటకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోన్నపురెడ్డి శకుంతల రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేమా రాజశేఖర్ రెడ్డి,



రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగెండ్ల వెంకటసుబ్బారెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచాల సుధాకర్ రెడ్డి, జిల్లాల అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతల రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు సరస్వతి రెడ్డి, దేవి రెడ్డి జ్యోతి రెడ్డి, పొద్దుటూరు నియోజకవర్గ రెడ్డి సంఘం నాయకులు ఆసం దస్తగిరి రెడ్డి, ఇరగంరెడ్డి శివారెడ్డి, గజ్జల వేమారెడ్డి,రాష్ట్ర, జిల్లా కమిటీల నాయకులు, మండల నాయకులు, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీలోని ఎస్ వెంకటాపురం బద్వేలు - కడప ప్రధాన రహదారి పక్కన వెలసిన లక్ష్మీ నరసింహస్వామి ఆలయం వద్ద శనివారం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలను అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అట్లూరు టిడిపి మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు లక్ష్మీ నరసింహస్వామి గుడిలో రితిష్ రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలను నిర్వహించారు అనంతరం రితీష్ రెడ్డి ఫోటోతో ఏర్పాటుచేసిన 41 కేజీల భారీ కేక్ ను టిడిపి నాయకులు, కార్యకర్తల మధ్య కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు రితీష్ అన్నా అంటూ ఒకరికొకరు తినిపించుకున్నారు కుంభగిరి పంచాయతీలో ఆపదలో ఉన్న ప్రజలకు సహాయం చేస్తూ వివిధ సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేయి అందించడంలో అట్లూరు మండలానికే ఆదర్శంగా నిలుస్తున్న టిడిపి మండల యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన 700 వందల దుప్పట్లను మహిళలకు పంపిణీ చేశారు అనంతరం కుంభగిరి పంచాయతీలో పాలకొండు రాజశేఖర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు ఆయన చేసే సేవా



కార్యక్రమాలకు ఆకర్షితులై అభిమానంతో ఉప్పుటూరు కాలనీ నుండి వైసిపి పార్టీని వీడి 10 కుటుంబాలు మండల అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు ఈ కార్యక్రమంలో రాజారెడ్డి, లక్ష్మీనరసింహస్వామి ఆలయ ధర్మకర్త జెసిబి సుబ్బారెడ్డి, పోతిరెడ్డి కృష్ణారెడ్డి, ఎల్ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ చిన్న, పరశురాం, పెంచలయ్య, మల్లెం కొండయ్య , అశోక్, డీలర్ ఎల్లయ్య, సుబ్బరాయుడు, ఆంజనేయులు తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హిందువులంతా ఒక తాటీపైకి రావాలి -- అభినవ శంకరనంద స్వామీజీ


ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: హిందువులంతా ఒక తాటీపైకి రావాలని వేదాంత గీత ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అభినవ శంకరనంద స్వామీజీ తెలిపారు. ఆదివారం స్థానిక నామ ఎరుకలయ్య ఆశ్రమంలో శ్రీ కృష్ణ గీతాశ్రమం బస్తీ ఆధ్వర్యంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్వామీజీ మాట్లాడుతూ సంఘటితమైతేనే సమాజానికి మేలని సమాజం మరియు ప్రజలు బాగుండాలన్న అంతా సంఘటితమవ్వాలని క్రమశిక్షణ శ్రద్ధ కలిగిన సాంప్రదాయాలను పాటించడం సాధ్యమన్నారు అలాగే ప్రపంచంలో ఉన్న హిందువులంతా ఒక తాటీపైకి రావాలని ఆయన అన్నారు అంతేకాకుండా అంతేకాకుండా భారతదేశంలోని సంస్కృతి సాంప్రదాయాల పట్ల విదేశీయులు కూడా మక్కువ చెబుతున్నారని భారతదేశంలో కుటుంబ వ్యవస్థ కూడా చాలా బలమైనదిగా ఉన్నది ఆయన అన్నారు మన సంస్కృతి సాంప్రదాయాలు పట్ల భావితరాలకు అలవాటు చేసే విధంగా ఉండాలని ఆయన అన్నారు ఈ



కార్యక్రమంలో సంగిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, కన్నా భాస్కర్, విద్యా భారతి ప్రాంత సంఘటన మంత్రి, డాక్టర్ సోమా లక్ష్మీ నరసయ్య, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చీతిరాల నాగార్జున రావు, హిందూ సమ్మేళన సమన్వయకర్త డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మారెళ్ళ మల్లికార్జున రావు, నాగ ముని రెడ్డి, మురళి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి

### బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** వాహనం నడిపే ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరి ధరించి నడపాలని అర్బన్ సీఐ లింగప్ప తెలిపారు. బద్వేల్ పట్టణంలోనినాలుగు రోడ్ల కూడలిలో హెల్మెట్ గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు . హెల్మెట్ ధరించి వాహనాలు నడిపేటప్పుడు అనుకోని పరిస్థితులలో ఏదైనా ప్రమాదం వాటిలితే ప్రమాదాల బారిన పడకుండా మనకు మన కుటుంబానికి రక్షణ హెల్మెట్ ఉంటుందని ఆయన తెలిపారు. అదేవిధంగాప్రతి వాహనదారుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, పోలీసులు తనిఖీలు చేసినప్పుడు మీరు నడిపే వాహనానికి సంబంధించిన రికార్డు లుఅందుబాటులో పెట్టుకోవాలని వాహనదారులకు సూచించారు. అవగాహన కార్యక్రమంలో వాహనదారుడు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం రంగంపల్లి కాలనీకి చెందిన పాలెం సుబ్బయ్య శనివారం అనారోగ్యం కారణంగా మృతి చెందాడు విషయం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియల కోసం 5000 రూపాయలను ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులతో చరవాణిలో పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని బాధిత కుటుంబానికి మనో ధైర్యాన్నిచ్చారు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకుడు నాగం సుబ్బారెడ్డి మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్న గంగయ్య, పరశురాముడు, మల్లెం కొండయ్య, కోటపాటి నరసింహులు, పాలెం సుబ్బారాయుడు, బాలకృష్ణ రత్నం బాబు పాల్గొని మృతునికి నివాళులర్పించారు

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
సోమవారం
05 జనవరి 2026


## పసుపులేటి ప్రవీణ్ విమర్శించే స్థాయి అనుదీప్ లేదు

### జడ్పీ హైస్కూల్ చైర్మన్ నాయన పల్లి తిరుపాల్



**నందలూరు, మేజర్‌న్యూస్ :** నందలూరు సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్ పై తప్పుడు ఆరోపణలు వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ నాయకుడు అనుదీప్ చేయడం దుర్మార్గమని నాగిరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ చైర్మన్ నాయన పల్లి తిరుపాల్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుదీప్ వాళ్ళ అన్న వీఆర్వో గా ఉన్నప్పుడు ఎంపీడీవో ఆఫీస్ పక్కనే ప్రభుత్వ భూమి కబ్జా చేశారని ఆరోపించారు పసుపులేటి ప్రవీణ్ క్లస్టర్ ఇంచార్జ్ అయినప్పటి నుండి పార్టీ మారింది నువ్వు నిరూపించగలుగుతావని సవాల్ విసిరారు అలా నిరూపించలేక పోతే నువ్వు రాజకీయ సన్యాసం చేస్తావని అన్నారు. మండలంలో టిడిపి పార్టీ కోసం అహర్నిశలు పనిచేశారని మా పార్టీ విషయాలతో నీకేం పని అని అన్నారు .నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఊరుకోమన్నారు. ఎంపీటీసీ ఎవరి కాళ్లు పట్టుకుంటే నువ్వు ఎంపీటీసీ అయ్యావో తెలియదా అన్నారు నువ్వు చేసే తప్పులు కప్పి పుచ్చుకునేదానికి లాయర్ అవతారం ఎత్తి పాటలు పాడుతాము పెళ్లిళ్లకు అని చెప్పి సింగర్లను పిపిచ్చుకొని వచ్చి నువ్వు చేసిన బాగోతం అందరికీ తెలియదు అనుకుంటున్నావా అని అన్నారు మండల వైస్ ఎంపీపీ ఏ విధంగా అయ్యావో అందరికీ తెలుసు అన్నారు. అది ఒక బతుకేనా అని అన్నారు. నువ్వే ఒక దొంగవి నీకన్నా పెద్ద దొంగ ఎవరుంటారు ఊరిలో జాగ్రత్తగా ఉండు లేదంటే నువ్వు చేసే ఎదవ పని రోజుకు ఒకటి బయటికి పెట్టాల్సి వస్తుంది హెచ్చరించారు.

## రైల్వే కోడూరులో వైసీపీలోకి భారీగా చేరికలు



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బొజ్జవారిపల్లి ఉపసర్పంచ్ దాడిశెట్టి సిద్దు రాయల్ నేతృత్వంలో బోజ్జవారిపల్లి ఎస్సీ కాలనీ, ఎస్టి కాలనీ, బిసి కాలనీల నుండి, సుమారుగా కొన్ని కుటుంబాలు టిడిపి జనసేన నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ వైస్సార్సీపీ కండువా కప్పి పార్టీలోకి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆహ్వానించారు. జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డ ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ కోఆర్డినేటర్స్ వజ్రం భాస్కర్ రెడ్డి, దేవనాద్ రెడ్డి, పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవు శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,సీనియర్ నాయకులు సిడి నాగేంద్ర, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు. కండువా కప్పు కున్న వారిలో గోపాల్, నాగయ్య, మల్లికార్జున, రామాంజినేయులు, రవి, వెంకటేష్,మని, హేమంత్, అది, రామయ్య, మహీంద్రా, శివ, దేరంగుల అప్పయా, సుబ్బు, శివయ్య, పిచ్చయ్య, శివ చేరిన వారులో ఉన్నారు.

## హిందువులంతా ఐకమత్యంగా భారత సంస్కృతిని కాపాడాలి




**రాజంపేట మేజర్‌న్యూస్:** దేశంలోని హిందువులందరూ ఐకమత్యంగా భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని ఆర్ఎస్ఎస్ నాయకులు అన్నారు. రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం యాభై నిమిషాలకు హిందూ సమ్మేళన కార్యక్రమంలో ప్రధాన వక్తలు ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలేపాటి శ్రీనివాసరెడ్డి హిందూ సమాజం గురించి పూర్తి స్థాయిలో వివరించారు. ముఖ్య అతిథిగా అలాగే బ్రహ్మంగారి మఠం అచలానంద ఆశ్రమం శ్రీ విరజానంద స్వామీజీ, కార్యక్రమ అధ్యక్షులు భానుమూర్తి శర్మ, ఉపాధ్యక్షురాలు ఆకేపాటి మహేశ్వరమ్మ పాల్గొని భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలని, హిందూవులు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందూ మతానికి సంబంధించిన పెద్దలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్ యార్డ్ నందు ఉదయం మార్కెట్ కు వచ్చే వ్యాపారస్తులకు రైతులకు అల్పాహారం (టిఫిన్) ఉచితంగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ వారం రోజులు పీలేరు పట్టణంలో ఉదయం రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఉచితంగా అల్పాహారం పంపిణీ చేయాలని కమిటీ తీర్మానం మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రెండో రోజు ఆదివారం స్థానిక మార్కెట్ యార్డు నందు అక్కడికి వచ్చిన రైతులకు ప్రజలకు సుమారు 500 మందికి పంపిణీ చేశామని తదుపరి క్రాస్ రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, మంగళవారం సంత, ప్రభుత్వ ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో ఈ వారం రోజులు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ కుమార్ రెడ్డి, జిల్లా సెక్రెటరీ సంజీవరెడ్డి,జోనల్ చైర్మన్ బలస వేణుగోపాల్, పీలేరు లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు జే వి చలపతి, సెక్రటరీ సోమిశెట్టి సురేష్ బాబు, ట్రెజరర్ శివ పనేష్ , శ్రీపురం ప్రకాష్, వి కే బాలాజీ, గణపతి, సాయి, సోమిశెట్టి హరీష్ బాబు, డాక్టర్ చరణ్, సురేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఆమూరి శంకర్నాథ్, బాలకృష్ణారెడ్డి, మహేష్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పోర్డ్ సంస్థ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లి ఫోర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్టి గురుకుల పాఠశాల నందు సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రంగ నాయకులు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.శనివారం పోర్డ్ సంస్థ మదనపల్లి మండల కో-ఆర్డినేటర్ నరసింహులు మాట్లాడుతూ మహిళల హక్కులు,మహిళల విద్య కోసం అనేక త్యాగాలు చేసి తన భర్త దగ్గర విద్య నేర్చుకొని తాను నేర్చుకున్న విద్యను పేద,బడుగు,బలహీన వర్గాల మహిళలకు విద్యను నేర్పించి మనదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిరాలిగా చరిత్రకెక్కారని తెలిపారు.ఆమె సేవలు దేశానికి,మహిళల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడినాయని గుర్తు చేశారు.ఆనాడు ఆమె చూపించిన దారితోనే నేడు దేశంలో మహిళలు ఆ ఫలాలను అనుభవిస్తు రాణించడం జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో శేఖర్,తులసి,కల్పన,ఫోర్డ్ సిబ్బంది జలజ,జయలక్ష్మి,విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎంతో సిఎం చంద్రబాబు లోపాయికారీ ఒప్పందం

### రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై సిఎం చంద్రబాబు సమాధానం చెప్పాలి- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ డిమాండ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నాటి ఓటుకు నోటు నుంచి నేటి రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రేవంత్ రెడ్డి,చంద్రబాబునాయుడు మధ్య అంతా రహస్యమే,రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేయడం ద్వారా సీఎం చంద్రబాబు రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆరోపించారు.తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి మాటలతో చంద్రబాబునాయుడు మధ్య వున్న రహస్య ఒప్పందం బహిర్గతమయిందని అవెన్యూ రోడ్డు వైసిపి కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆదివారం నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కేవలం స్వప్రయోజనాల కోసమే రాయలసీమ లిఫ్ట్ సిఎం చంద్రబాబునాయుడు తిలోదకాలు ఇచ్చారని మండిపడ్డారు.శాసనసభ సాక్షిగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ఆంధ్రప్రదేశ్ ప్రజలు గ్రహించాలని కోరారు.స్వప్రయోజనాల కోసమే పర్యావరణ అనుమతులు లేవన్న సాకుతో చంద్రబాబునాయుడు రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు నిలిపివేశాడని స్పష్టం చేశారు.చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న ప్రతిసారీ ఏపీకి నీటి గండమేనని విమర్శించారు.తక్షణమే రాయలసీమ ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాయలసీమను ఎడారిగా మార్చే కుట్ర నుంచి రాయలసీమ ప్రాంతంలోని కూటమి ప్రజాప్రతినిధులు బహిరంగంగా వ్యతిరేకించాలని కోరారు.మాజీ జగన్మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని,కానీ చంద్రబాబునాయుడు సీఎం అయ్యాక రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రాజెక్టును నిలుపుదల చేయించినట్టు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఆ రాష్ట్ర అసెంబ్లీలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడటమే ఇందుకు నిదర్శనమన్నారు.చంద్రబాబు కారణంగానే రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు ఆగిపోయిందని తేటతెల్లమయ్యిందని,ఆయన చేసిన పాపానికి రాయలసీమ ప్రజలు సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.శ్రీశైలం జలాశయం ఆంధ్రప్రదేశ్,తెలంగాణల ఉమ్మడి ప్రాజెక్టు అని సీమ ప్రాజెక్టులకు సాగు నీరివ్వడం కోసం పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ 841 అడుగుల ఎత్తులో అమర్చారు.శ్రీశైలంలో 880



అడుగుల కంటే ఎక్కువ ఎత్తులో నీరు నిల్వ ఉన్నప్పుడే,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ప్రస్తుత డిజైన్ మేరకు 44 వేల క్యూసెక్కులు తరలించే అవకాశం ఉంటుంది.854 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 7 వేలు,841 అడుగుల్లో నీటి మట్టం ఉంటే 2 వేల క్యూసెక్కులు మాత్రమే తరలించే అవకాశం ఉంటుంది.శ్రీశైలంలో 841 అడుగుల కంటే దిగువన నీటి మట్టం ఉంటే చుక్క నీటిని కూడా తీసుకోలేమన్నారు.కానీ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి అనుమతి తీసుకోకుండా 2015లో కల్వకుర్తి ఎత్తిపోతల సామర్థ్యాన్ని పెంచడంతోపాటు శ్రీశైలం నుంచి రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరు - రంగారెడ్డి,డిండి ఎత్తిపోతలను చేపట్టినా నాటి చంద్రబాబు సర్కార్ అడ్డుకోలేదని ఆరోపించారు.ఇలా తెలంగాణ సర్కార్ శ్రీశైలాన్ని ఖాళీ చేస్తుండటం వల్ల నష్టం పోయింది రాయలసీమ వాసులేనని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు షమీమ్ అస్లాం,బీరంగి రేవతి,నాగమణి,వినుతా భాయి,కౌన్సిలర్లు ప్రసాద్ బాబు,ఈశ్వర్ నాయక్,శ్రీనివాసులు,మాజీ సైనికులు మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లె మహేష్ బాబు,నరసింహులు నాయుడు,చెన్నకృష్ణ వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామస్తులకు సలహాలు ఇచ్చిన సీఐ రోషన్

**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** చిన్నమండెం మండలంలోని మల్లూరు క్రాస్ రోడ్డు వద్ద ఆదివారం ఆరు గంటల సమయంలో గ్రామస్తులతో రాయచోటి రూరల్ సిఐ రోషన్ సూచనలు సలహాలు ఇచ్చిపుచ్చుకున్నారు గ్రామాలలో రాజకీయాల్లో ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తాయి పోతాయి కానీ గ్రామములో ప్రజలు మాత్రం అందరూ ద్వేషాలు పెంచుకోకుండా కలిసిమెలిసి ఉండాలని ఆయన సలహాలు ఇచ్చారు ప్రతి ఒక్క తల్లిదండ్రులు బిడ్డలు చదువు విషయంలో ప్రతిరోజు వారితో మాటామంతి జరపాలని ఇంటర్ డిగ్రీ విద్యార్థులు కొన్ని చెడ్డ అలవాట్లకు పాల్పడడం జరుగుతుందని మంచి దారిలో వారి నడవ వేడుకలు ఉండేటట్టు చూడవలసిన బాధ్యత తల్లిదండ్రుల దేనని ఆయన తెలిపారు గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఒక్కొక్క గ్రామ పంచాయతీలు ఒక పోలీస్ నియమించడం జరుగుతుందని అలాగే మండల ఎస్సై ఫోన్ నెంబర్ సిఐ గార్ల ఫోన్ నెంబర్లకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి గ్రామ ప్రజలు మంచిగా మెలగాలని తన పిల్లల భవిష్యత్తును మంచిదారుల్లో ఉండేటట్టు చూసుకోవాలని ఆయన తెలిపారు కొంతమంది గ్రామస్తులు గ్రామాలలో 12



గంటల తర్వాత కోళ్లు దొంగతనాలు రాత్రులు యందు మోటార్ల వద్ద వైర్లు కత్తిరింపులు లాంటి సమస్యలు ఉన్నాయని సీఐ రోషన్ కు తెలియజేశారు వాటిని నివారించడం జరుగుతుందని తాగుడుకు అలవాటు అయినటువంటి కొంతమంది బైకులపై తిరుగుతూ చైన్ దొంగతనాలు కు అలవాటు పడటం జరుగుతుందని అలాంటి వి జరగకుండా చూసే బాధ్యత అందరిదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ముల్లూరు క్రాస్ రోడ్డు వద్ద కొత్తపల్లి నీరోలంక శ్రీనివాసపురం శ్రీరాంనగర్ కాలనీ రోడ్డు వారకురోపల్లె గ్రామ ప్రజలు మరియు ఏఎస్ఐ రఘురామయ్య హెడ్ కానిస్టేబుల్ రవి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
సోమవారం
05 జనవరి 2026


# తెలుగుదేశంలోనే సీమకు మేలు వైసిపినే సీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభించి, నిలిపేసింది

## .టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



**కడప రూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పాలనలోనే రాయలసీమకు ఎంతో మేలు జరిగిందని, ఎన్టీఆర్ నుండి చంద్రబాబు వరకు రాయలసీమ నీటిపారుదల రంగానికి ఎంతో కృషి చేశారని టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు. ఆయన నివాసంలో ఆదివారం మాట్లాడుతూ తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు, కేసీ కెనాల్ మోడరింగ్ పూర్తి చేస్తేనే, నీటితో కళకళలాడుతున్నాయని చెప్పారు. తెలంగాణ సీఎం రాజకీయ లబ్ధి కోసం మాట్లాడితే, వైసీపీ నాయకులు చంద్రబాబును విమర్శిస్తారా అని ఆయన ప్రశ్నించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సీఎంకు ఏదో చేస్తానని, అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మూడు టీఎంసీ లు లిఫ్ట్ చేస్తానని ప్రాజెక్టు ప్రారంభిస్తే, గ్రీన్ ట్రిబ్యునల్ తో మొట్టికాయలు కొట్టించుకొని ప్రాజెక్టును ఆపేసింది అన్నది వైసీపీ నాయకులు గ్రహించాలన్నారు. సీమకు చంద్రబాబు అన్యాయం చేశారని మాట్లాడతారా అని ఆయన నిలదీశారు. పక్క రాష్ట్రంలో మాట్లాడితే మాపై నిందలు వేయడాన్ని ఆయన ఖండించారు. రాయలసీమ దత్తపుత్రుడుగా ఎన్టీఆర్ చెప్పుకొని, సీమ రైతాంగానికి, ప్రజలకు ఎంతో చేశారన్నారు. సీమకు చేసింది, చేయబోయేది తెలుగుదేశం ప్రభుత్వమే అన్నారు

# ఘనంగా ఎంపీజే సభ్యత్వ కార్యక్రమం




**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ ;** పట్టణంలోని శ్రీనివాస్ నగర్ లో ఉన్న ఎంపీజే ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం సభ్యత్వ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం భాష మరియు ఎంపీజే రాయలసీమ ఇన్చార్జ్ ఎండి అయూబ్ ఖాన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది ఎంపీజే నూతన సభ్యత్వం తీసుకోవడం జరిగింది. వారిని ఎంపీజే కండువా వేసి స్వాగతించడం జరిగింది.ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరిన వారు సమాజ సేవ చేస్తూ ప్రజల హక్కులను కాపాడుతూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేస్తూ ఉండాలని పిలుపు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఇన్చార్జ్ జాకిర్ ఉమ్రి. తిరుపతి జిల్లా ఇన్చార్జ్ అమిర్ భాష, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ భాష. ఎస్పీ ముక్తియర్. శేఖర్. షఫీ అహ్మద్. పుల్లారెడ్డి. రవి. సుబ్బారెడ్డి. ఇబ్రహీం. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఆవుల పవన్ రెడ్డి



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్.ఐటీడీపీ టీం ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా నియమితులైన ఆవుల పవన్ రెడ్డి ని కమలాపురం ఐటీడీపీ టీం ఘనంగా అభినందించి సన్మానించింది. ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నే మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఆవుల పవన్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని, ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆవుల పవన్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీపీ నాయకులు, చింతకొమ్మదిన్నే మండల కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దకుడాల గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించిన విద్యార్థులు




**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని పెద్దకుడాల హైస్కూల్ విద్యార్థులచే మూడవ రోజు ఆదివారం (జనవరి 04) పెద్దకుడాల గ్రామంలో పిల్లలకు మరియు మహిళలకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామ వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి, పిల్లలు మరియు మహిళలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని ప్రజలకు వివరించారు.అంతేకాకుండా, కొందరు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వయంగా గ్రామస్తుల ఇళ్లకు వెళ్లి పిల్లలకు, మహిళలకు సరైన పోషకాహారం యొక్క ప్రాధాన్యతను వివరించి, తగిన సూచనలు అందించారు. చిన్న వయస్సులోనే పిల్లలకు మంచి పోషకాహారం అందిస్తే ఆరోగ్యంగా ఎదిగి మంచి భవిష్యత్తు సాధించగలరని వారు తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ, చిన్నపిల్లలకు సమతుల్యమైన పోషకాహారం అందించడమే వారి భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. అలాగే మహిళలు, పెద్దలు కూడా ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు.అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీని ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలో నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి, ప్రకృతిని కాపాడాలి అనే నినాదాలు చేస్తూ గ్రామస్తుల్లో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇంజినీర్ నజ్మా మాట్లాడుతూ, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించి, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు ఇంజినీర్ నజ్మా, డాక్టర్ జయమ్మ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పీడీ డాక్టర్ రాజశేఖర్, నాల్గవ సంవత్సర ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు, గ్రామంలోని పాఠశాల విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బ్రెయిలీ జయంతి సందర్భంగా బ్లైండ్ స్కూల్‌లో అన్నదానం



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ ; ప్రపంచ అంధులకు జ్ఞాన ద్వారాలను తెరచి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఫ్రెంచ్ విద్యావేత్త, బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ గారి జయంతిని పురస్కరించుకుని కడప టౌన్ శంకరపురంలోని బ్లైండ్ స్కూల్‌లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్లైండ్ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న 600 మంది విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కె.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.గత రెండు రోజులుగా లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా వివిధ ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, ఈ కార్యక్రమాలలో కె.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ విభాగం వాలంటీర్లు చురుకుగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ గారు అంధుల జీవితాల్లో ఆశాజ్యోతిని వెలిగించిన మహానుభావుడని, ఆయన ఆవిష్కరించిన బ్రెయిలీ లిపి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది అంధులకు విద్యను చేరువ చేసిందని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు.

# స్వచ్ఛ కడప..సురక్షిత గడప



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** మన కడప నగరాన్ని స్వచ్ఛ కడపగా.. సురక్షిత గడపగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, తేదీపాధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని రివ్ఫ్స డెవలప్మెంట్ బోర్డ్ మెంబర్ డి.ఎస్ వలి ,కడప మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉస్మాన్ గని లు అన్నారు. ఆదివారం వారి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మా నాయకులు టిడిపి పోలిట్ బ్యూరో మెంబర్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి,ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే మాధవి స్వచ్ఛ కడప కార్యక్రమంకు పునాదులు వేసి మన నగరాన్ని పరిశుభ్రంగా తయారు చేయాలని ఒక సంకల్పం తో ముందుకు సాగుతున్నారని కొనియాడారు. అదే విధంగా మన నగరంలో అసాంఘిక పనులను అరికట్టడం కొరకు నగరంలో పూర్తిగా సీసీ కెమెరాలు అమర్చి కడప ను సేఫ్ కడప గా నిలబెట్టడం కోసం వారు చేస్తున్న ప్రయత్నం ఎంతో హర్షనీయమన్నారు.కాని వైకాపా నగర అధ్యక్షులు అంజద్ భాష మరియు అతని అనుచరులు ఈ జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక నోటికి ఏమి వస్తే అది అసత్యాలు మాట్లాడుతూ గోబెల్స్ ప్రచారము మొదలుపెట్టారు. వీరికి ఒకటే మాట చెప్ప దలచ్చుకున్నాం, మీరు చేసిన అరాచకాలు, అసాంఘిక కార్యక్రమాలు వసూళ్లు అన్ని నగర ప్రజలు మరిచిపోలేదు. వాస్తవాలన్నీ గమనిస్తున్నారు వారు మిమ్మల్ని తన్ని తరమకముందే మీ తప్పు తెలుసుకొని మా నాయకులకు బహిరంగంగా క్షమాపణ అడగాలని డిమాండ్ చేశారు. ఈ సమాజంలో తెదేపా నాయకులు షాషావలి (హాజీ ) పాల్గొన్నారు

# నాలుగవ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం




పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు "జాతీయ సేవా పథకం" లో భాగంగా ఏడు రోజుల పాటు అనగా 02 జనవరి నుండి 08 జనవరి వరకు లింగాల మండలం పెద్దకుడాల గ్రామంలో ప్రత్యేక శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. మూడవ రోజు ఆదివారం అనగా 04 జనవరి న పెద్దకుడాల గ్రామంలో "పిల్లలకు మరియు మహిళలకు పోషకాహారం పై అవగాహన కార్యక్రమం" నిర్వహించారు. అనంతరం "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ కార్యక్రమం" పెద్దకూడాల గ్రామంలో నిర్వహించారు. పిల్లలకు మరియు మహిళలకు పోషకార అవగాహన కార్యక్రమం సందర్భంగా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పిల్లలు మరియు మహిళలు పోషకాహారం తీసుకోవాలని గ్రామ వీధులలో అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు స్వయంగా కొందరు గ్రామస్తుల ఇళ్లకు వెళ్లి పిల్లలకు మరియు మహిళలకు పోషకాహారం గురించి అవగాహన కల్పించి, తగు సూచనలు చేశారు. కళాశాల జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారి ఇంజినీర్ నజ్మా డాక్టర్. జయమ్మ, అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, పీడి. డాక్టర్ రాజశేఖర్, నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, గ్రామంలో ఉన్న పాఠశాల విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాల మండల వ్యాప్తంగా గ్రామసభలు

లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు మండల వ్యాప్తంగా సోమవారం ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో గంగరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈ) పేరును తొలగించి, దాని స్థానంలో "వికసిత్ భారత్ జీ రామ్ జీ" అనే నూతన పేరును ప్రభుత్వం నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ పేరు మార్పుతో పాటు పథకంలో వచ్చిన మార్పులు, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ముఖ్యంగా ఈ ఉపాధి హామీ పథకం కింద గతంలో గ్రామీణ కూలీలకు సంవత్సరానికి 100 రోజులు మాత్రమే పని దినాలు కల్పించేవారని, తాజా మార్పులతో ఇప్పుడు వాటిని 125 రోజులకు పెంచినట్లు ఆయన తెలిపారు. దీని ద్వారా గ్రామీణ పేదలకు, కూలీలకు అదనపు ఉపాధి అవకాశాలు లభించి వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామసభల్లో పథకం పేరు మార్పు, పని దినాల పెంపు, పని పొందే విధానం, వేతనాల చెల్లింపు తదితర అంశాలపై అధికారులు గ్రామస్తులకు వివరంగా తెలియజేస్తున్నారని తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, సూచనలను గ్రామసభల్లో నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని గ్రామస్తులకు పూర్తి సమాచారం అందించాలన్న ఆదేశాలను ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి జారీ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలను ప్రతి గ్రామీణ కూలీ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు

## జనవరి 5న వీరబల్లి మండలంలో అన్ని గ్రామపంచాయతీలో ప్రత్యేక గ్రామసభలు

**వీరబల్లి మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలం పంచాయతీ రాజ్ కమీషనర్ గ్రామం అభివృద్ధి శాఖ వారి ఉత్తర్వుల అనుసరించి మండలం లోని అన్నీ గ్రామపంచాయతీ లలో స్వచ్ఛ సంక్రాతి - స్వచ్ఛ గ్రామపంచాయతీ 2026 కార్యక్రమం లో భాగంగా ఈ నెల 5 న ప్రత్యేక గ్రామసభలు నిర్వహించవలసిందిగా కడప జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మి గారు ఆదేశాలు జారిచేసారు.జిల్లాలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన మూడు గ్రామ పంచాయతీ లను గురించి, గ్రామం పెద్దలను ఈ నెల 26 న ఘనతంత్ర దినోత్సవ వేడుకలలో సత్కరించునున్నట్లు తెలిపారు.చెత్త రహిత గ్రామపంచాయతీ అనే అంశం ప్రధాన అజెండాతో ఈ సభలు నిర్వహిస్తున్నట్లు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థుల భాగస్వామ్యం తో స్వచ్ఛతను నిరంతరం కొనసాగించేందుకు తీర్మానాలు ఆమోదిస్తారని కావున అందరూ సదరు గ్రామసభలో పాల్గొనవలసినదిగా ఎంపీడీఓ జవహర్ బాబు మరియు డిప్యూటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు తెలిపారు.


## ఉపాధి హామీ కూలీల పని దినాలు పెంపు

### ఏపీవో అంజనప్ప




**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో వి బి జి రాంజీ ఉపాధి హామీ పథకం బలోపేతంపై జరిగే గ్రామసభలను విజయవంతం చేయాలని ఏపీవో అంజనప్ప పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మండలంలోని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు గ్రామ సభలలో గ్రామస్థాయి యాక్షన్ ప్లాన్, వికసిద్భారత్ 20 47 లక్ష్యసాధన,ప్రభుత్వం ఉపాధి హామీలో 100 నుండి 125 రోజులు పని దినాలు పెంపు, 15 రోజుల్లో ఉపాధి లేకపోతే పరిహారం చెల్లింపు, జీతాలు ఆలస్యం లేకుండా రోజువారి పరిహారం ఇంకా పలు రకాల అభివృద్ధి పనులపై చర్చ జరపాలన్నారు. ఈ గ్రామ సభలకు సర్పంచులు, వార్డు మెంబర్లు, మహిళా సంఘాలు, రైతులు, కూలీలు, ప్రజలు హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఈ సమీక్షలో ఈసీ మహేష్, టిఏలు సుజాత, పుష్పకుమారి, భూదేవి, గంగాధర్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి అటకెక్కిస్తే కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు కావస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తూ, పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇస్తోందని, కేవలం మేనిఫెస్టోలో తెలిపిన హామీలే కాక తెలపని హామీలు కూడా పూర్తి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా కమిషన్ల కోసం అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి, 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడంతో పాటు, ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై అధిక భారం వేసిందని, కానీ కూటమి ప్రభుత్వం విద్యుత్ ను 4 రూపాయల 70 పైసలకి కొనుగోలు చేసి, విద్యుత్ ఛార్జీలు పెంచకపోవడంతో పాటు, ట్రూ డౌన్ ఛార్జీలతో ప్రజలకు ప్రయోజనకరం కలిగించిందని వివరించారు. దీనికి తోడు సోలార్ విద్యుత్ కు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి చేయలేదని, 17 మెడికల్ కాలేజ్ లు మంజూరు చేయించామని గొప్పగా చెప్పుకుంటూ 5 మాత్రమే పూర్తి చేశారని, మిగిలిన వాటిని కూటమి ప్రభుత్వం పిపిపి విధానంలో పూర్తి చేస్తోందని వివరించారు. పట్టణంలో కూడా అన్ని రకాల అభివృద్ధి, రోడ్డు విస్తరణ పనులు చేస్తోందని తెలిపారు. అనంతరం జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి జబీవుల్లా మాట్లాడుతూ మండలంలోని చౌడూరు లో ప్రభుత్వ భూమి ఏపిఐఐసి కి కేటాయించారే కానీ రైతుల భూమి ఎక్కడ లాక్కోలేదని వివరించారు. వైసిపి పాలనలో ఎక్కడా పారిశ్రామికీకరణ జరగలేదని విమర్శించారు. ఫించన్ల పై మాట్లాడిన మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి వారి ప్రభుత్వం 1000 రూపాయల పించన్ 5 సంవత్సరాలు పెంచిందని, కూటమి ప్రభుత్వం ఒకేసారి 1000 రూపాయలు పెంచి అందించిందని, నూతన ఫించన్లు త్వరలో మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం టిడిపి పట్టణాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఆనందంగా వున్నారన్నారు. ప్రజలు మరో 10 -- 15 సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని ఆదరిస్తే పూర్తి అభివృద్ధి జరుగుతుందని వివరించారు.

## కలికిరి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**కలికిరి మేజర్ న్యూస్:-** కలికిరి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన పెండింగ్ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణను పరిశీలించిన అనంతరం, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి మరియు గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలను కాపాడటానికి పలు ఆదేశాలు జారీ చేశారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కడా లేని విధంగా కలికిరిలో ఐటీబీపీ, సి ఆర్ పి ఎఫ్, బిఎస్ఎఫ్, సైనిక్ స్కూల్, జేఎన్టీయూ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఉన్నందున, పోలీస్ వ్యవస్థ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, పోలీస్ అధికారులు ప్రతి రోజు గ్రామాల సందర్శనను విధిగా పాటించాలని, రాత్రి బీట్‌లో మండలం అంతా కవర్ అయ్యేలా పర్యవేక్షణ ఉండాలని, సామాజిక నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఓపెన్ డ్రింకింగ్, పేకాట, కోడిపందాలు, మైనర్ డ్రైవింగ్ వంటి సమాజ వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,రోడ్ ఆక్సిడెంట్ల నివారణకు ప్రజలు ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని, అలా ధరించకుండా ఉల్లంఘన చేసే వారిపై భారి జరిమానాలు మరియు మైనర్ లకు డ్రైవింగ్ ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాలని,ప్రజలకు తక్షణ సేవ కోసం ఫిర్యాదుదారులతో గౌరవంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను తక్షణమే పరిశీలించి, చట్ట పరిధిలో బాధితులకు న్యాయం చేయాలని, మహిళా పోలీసులు మరియు శక్తి టీం లతో కలిసి, మహిళలపై జరిగే నేరాల గురించి, మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలు వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహణ కల్పించాలని, నేరాల




నియంత్రణకు సీసీ కెమెరాల అమరికపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి పోలీస్ అధికారి ప్రజల భద్రత పట్ల పూర్తి నిబద్ధతతో పనిచేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడిన ఎస్పీ విధులు సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు, వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబం, పిల్లల భవిష్యత్తు పై కూడా శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బందిలో ఆత్మ విశ్వాసం పెంచుతూ విధి నిర్వహణలో సమర్థవంతంగా పని చేసే వారికి రివార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కే.రామచంద్ర , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ టవర్ ఏర్పాటుకు మంత్రి గ్రీన్ సిగ్నల్



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్:** నేడు కమ్యూనికేషన్ సిస్టం తో మారుమూల గ్రామాలలో సైతం సెల్ ఫోన్ రాజ్యమేలుతుంటే నేటికి తంబళ్లపల్లి నియోజకవర్గ కేంద్రానికి సమీపంలో ఓ పంచాయతీ సెల్ టవర్ లేక అన్ని రకాలుగా ప్రజలు వెనుకబడిన దుస్థితి దాపురించింది. ప్రభుత్వాలు మారుతున్నాయి, కమ్యూనికేషన్ రోజు రోజుకు ఎల్లలు దాటుతున్నా ముద్దలదొడ్డికి మాత్రం మోక్షం లభించలేదు. ఈ పంచాయతీలో సచివాలయం తోపాటు అన్ని కార్యాలయాలు ఉన్నా సెల్ టవర్ లేకపోవడంతో మండల కేంద్రంతో సత్సంబంధాలు లేక పెన్షన్లు దగ్గర నుండి ప్రతి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందడం లేదు. ఈ విషయమై ఆదివారం టిడిపి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, లు జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సైతం నేటికీ సెల్ టవర్ లేకపోవడం పై ఆశ్చర్యం వ్యక్తం చేసి వెంటనే ముద్దల దొడ్డి పంచాయతీలో సెల్ టవర్ ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. సెల్ టవర్ సమస్యపై మంత్రి స్పందించిన తీరుపై టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు



**కడప రిమ్స్ మేజర్‌న్యూస్ :** కడప శిల్పారామంలో సాయంత్రం 6.30 నిమిషాలకు సాంస్కృతిక కళావేదికపై నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పద్మాకర్ వారి సహకారంతో కడప నగరానికి చెందిన మిను డాన్స్ అకాడమీ బృందం పల్లె జానపదాలు, శాస్త్రీయ నృత్యాలు, సినీ నృత్యాలతో కళాభిమానులను మంత్రముగ్ధులను చేసింది.ప్రదర్శనలో చికిరి చికిరి, వాన వాన, మీసాల పిల్ల వంటి పాటలకు చేసిన నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యకారుల సమన్వయం, భావవ్యక్తీకరణ ప్రేక్షకుల నుంచి ఘనమైన చప్పట్లను అందుకుంది.ఈ కార్యక్రమం శిల్పారామం పరిపాలన అధికారి ఎస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది. శిల్పారామంలో నిర్వహిస్తున్న ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజల్ని విశేషంగా ఆకట్టుకుంటున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## అంధులకు విద్యావకాశాలు కల్పించిన లూయీస్ బ్రెయిలీ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** బ్రెయిలీ లిపి తో అంధులకు విద్యావకాశాలు కల్పించిన మహనీయుడు లూయీస్ బ్రెయిలీ అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీరాముల పేటలో ఉపాధ్యాయ సేవా కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ టి ఆర్ వైద్య విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్రెయిలీ లిపి వల్ల ప్రపంచ వ్యాప్తంగా అంధులకు విద్య ,స్వావలంబన, గౌరవం లభించిందని చెప్పారు. లూయిస్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రొద్దుటూరు లోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో కొంతమంది అందులకు చలికాలంలో చలి నుండి రక్షించడానికి వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంజగల మధుసూదన్ బాబు , అంకాల్ కొండయ్య, ఓబులరెడ్డి, గండికోట షేక్షావల్లి, వారాది మధు, ఒంటెద్దు సుధాకర్‌రెడ్డి, రమణయ్య, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు..

## రాష్ట్రానికి రాయలసీమకు చంద్రబాబు మరణ శాసనం


### రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకట సుబ్బారెడ్డి



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** రాయల సీమ ప్రాంతాన్ని ఎడారిచేసేందుకు ఆయన రహస్యఒప్పందం బట్టబయలైందని,తెలంగాణ సీఎం కోరగానేరాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నుఆపేశారని, రాష్ట్రాన్ని, రాయలసీమ ప్రాంతాన్ని చంద్రబాబు దారుణంగాదెబ్బతీసి మరణశాసనం లిఖించారని 'సీమ' ప్రాంతాన్ని ఎడారి చేసేందుకు, చంద్రబాబు చేసుకున్న రహస్య ఒప్పందంబట్టబయలైందని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్వార్థ ప్రయోజనాల కోసంరాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ను చంద్రబాబు బలిపెట్టారనిమండిపడ్డారు. 'నేను కోరినందువల్లే చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ను ఆపేశారని, చంద్రబాబుతో జరిగిన ఏకాంత సమావేశంలో నేను కోరగానే ఆయన ఒప్పుకున్నారు. అందుకే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఆగిపోయాయి. కావాలంటేనిజనిర్ధారణ కమిటీ కూడా వెళ్లి చూసుకోవచ్చు అంటూ తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక విషయాలు వెల్లడించారని అయన పేర్కొన్నారు.


సూర్య www.suryaa.com
సోమవారం 05 జనవరి 2026

# ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయలేదంటారు మన పెద్దలు



**లింగాల మేజర్ న్యూస్:-** మన భారతీయ వంటింట్లో నిత్యం ఉపయోగించే సాధారణ కూరగాయ ఒకటి ఉల్లిపాయ. కానీ దీనిలో దాగి ఉన్న ఔషధ గుణాల గురించి మన పెద్దలు చెప్పే మాటలు వింటే ఆశ్చర్యం కలగక మానదు. అందుకే ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయలేదని పెద్దలు ఉపమానంగా చెబుతుంటారు. పెద్దల మాటల ప్రకారం, పరగడుపున పచ్చి ఉల్లిపాయలను ఏడు రోజుల పాటు క్రమంగా తింటే ఎంతటి ఎక్కువ షుగర్ అయినా కంట్రోల్ అవుతుందని నమ్మకం. రోజుకు సుమారు 50 గ్రాముల పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల 20 యూనిట్ల ఇన్సులిన్‌కు సమానమైన ప్రభావం ఉంటుందని గ్రామీణ ప్రాంతాల్లో పెద్దలు చెబుతుంటారు. ఇదే కారణంగా మధుమేహ బాధితులు పచ్చి ఉల్లిపాయలను తమ ఆహారంలో చేర్చుకుంటున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్లదగ్గుఆస్తమాబీపీగుండె సంబంధిత సమస్యలుఅలర్జీలుతగ్గుతాయని పెద్దల నమ్మకం. ముఖ్యంగా శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు పచ్చి ఉల్లిపాయలను తినడం వల్ల ఉపశమనం కలుగుతుందని అనుభవపూర్వకంగా చెబుతుంటారు. ఇక మరో విశేషమైన ప్రయోజనం ఏమిటంటే, ఉల్లిపాయలను ముక్కలుగా చేసి నీటిలో మరిగించి ఆ నీటిని తాగితే మూత్రంలో మంట క్రమంగా తగ్గుతుందని గ్రామీణ వైద్యంలో చెప్పుకుంటారు. వేసవికాలంలో ఎక్కువగా వచ్చే మూత్ర సమస్యలకు ఇది సహజ చికిత్సగా ఉపయోగపడుతుందని నమ్మకం. ఉల్లిపాయల్లో ఉండే సహజ గంధక పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహాయపడతాయని పెద్దలు చెబుతారు. రక్త ప్రసరణ మెరుగుపడటం, రోగనిరోధక శక్తి పెరగడం వంటి ప్రయోజనాలు కూడా ఉన్నాయని అంటారు. అయితే, ఇవన్నీ పెద్దల అనుభవాలు, సంప్రదాయ నమ్మకాలు మాత్రమేనని, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలని కూడా వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఎంతైనా సరే, మన నిత్యాహారంలో ఉండే సాధారణ ఉల్లిపాయ ఇన్ని ప్రయోజనాలు కలిగి ఉండటం నిజంగా ఆశ్చర్యమే. అందుకే మన పెద్దలు ఉల్లిపాయను కేవలం కూరగాయగా కాకుండా, ఒక సహజ ఔషధంగా భావించారు.

## టీడీపీ జిల్లా నూతన అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వబ్రాహ్మణ నాయకులు



**చెన్నూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ కడప జిల్లా నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని కూటమి ప్రభుత్వ కడప జిల్లా విశ్వబ్రాహ్మణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలదండలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కడప పార్లమెంట్ విశ్వబ్రాహ్మణ సాధికారిక కో-కన్వీనర్ బ్రహ్మ శ్రీ బాణాల నరసింహ ఆచార్య,టీడీపీ కమలాపురం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ కన్వీనర్,టీడీపీ బూత్ ఇన్‌చార్జ్ బ్రహ్మ శ్రీ నరసింహ ఆచార్య (భవానీ) పాల్గొని జిల్లా అధ్యక్షుడిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం కావడానికి విశ్వబ్రాహ్మణ సమాజం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.

## అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ

### ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయిస్ బ్రెయిలీ అని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్. తులసిరెడ్డి అన్నారు. ఆదివారం బ్రెయిలీ దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ దృష్టి లోపంతో బాధపడుతున్న వారికి లూయిస్ బ్రెయిలీ ఆరాధ్య దైవమన్నారు. ఆరు చుక్కల బ్రెయిలీ లిపిని కనుగొన్న కారణజన్ముడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు డా.సుబ్రమణ్యం, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, వేమారాజా, బద్రీ, రాఘవయ్య, వెంకటేశు, రమణ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక గ్రీవేన్స్ సద్వినియోగం చేసుకోవాలి : తహసీల్దార్

**చెన్నూరు మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రధాన భూఆయుక్తులు (సీసీఎల్ఏ), ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక గ్రీవేన్స్ నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ ఎస్) కింద రెవెన్యూ క్లినిక్ విధానాన్ని మరింత బలోపేతం చేసిందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి పర్యవేక్షణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రెవెన్యూ క్లినిక్ ద్వారా పట్టాదారు పాస్‌బుక్, వెబ్లాండ్, 1-బి,అడంగల్ రికార్డుల సవరణ, మ్యూటేషన్, ఆక్రమణలపై ఫిర్యాదులు, 22-ఏ,ఎల్టిఆర్, రీ-సర్వే సమస్యలు, వారసత్వ భూముల వివాదాలు వంటి భూ సంబంధిత సమస్యలను అదే రోజు లేదా నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కావున చెన్నూరు మండల ప్రజలు తమ భూ సమస్యలకు సంబంధించిన అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నూరు తహసీల్దార్ కోరారు.

## సబ్ స్టేషన్ల ఫోన్ నెంబర్లు మార్పు

### విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ల ఫోన్ నెంబర్లు మార్పు చేసినట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ తెలిపారు గతంలో ఫోన్ నెంబర్లు సరిగ్గా కవరేజ్ లేక పని చేయలేకపోవడం వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త ఫోన్ నెంబర్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు రాజుపాళెం సబ్ స్టేషన్ కు 8712480445 తొండలదిన్నె సబ్ స్టేషన్8712480432 కూలూరు సబ్ స్టేషన్ 8712480433 వెల్లాల సబ్ స్టేషన్8712480446 వినియోగదారులు రైతులకు ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే పై ఫోన్ నెంబర్లకు తెలపవచ్చన్నారు.


## అంధుల ఆత్మబంధువు లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా బ్లైండ్ స్కూల్‌లో అన్నదాన కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** ప్రపంచ అంధులకు జ్ఞాన ద్వారాలను తెరచి, వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఫ్రెంచ్ విద్యావేత్త, బ్రెయిలీ లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ గారి జయంతిని పురస్కరించుకుని కడప టౌన్ శంకరపురంలోని బ్లైండ్ స్కూల్‌లో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లైండ్ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న 600 మంది విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కె.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గత రెండు రోజులుగా లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా వివిధ ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, ఈ కార్యక్రమాలలో కె.ఎస్.ఆర్.ఎం కాలేజ్ ఎన్.ఎస్.ఎస్ విభాగం వాలంటీర్లు చురుకుగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ గారు అంధుల జీవితాల్లో ఆశాజ్యోతిని వెలిగించిన మహానుభావుడని, ఆయన ఆవిష్కరించిన బ్రెయిలీ లిపి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది అంధులకు విద్యను చేరువ చేసిందని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తాయని తెలిపారు.

# సాయినాథ్ శర్మకు - నూతన సంవత్సర శుభాకాంక్షలు

### మహిళలతో సహా పెద్ద ఎత్తున పాల్గొన్న వైసీపీ శ్రేణులు, అభిమానులు



**కమలాపురం మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వైసీపీ రాష్ట్ర వైఎస్ఈసీ సభ్యుడు కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మకు కమలాపురం పట్టణంలో ఆదివారం అభిమానులు, వైసీపీ కార్యకర్తలు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు, జనవరి 1వ తేదీన సత్య సాయినాథ్ శర్మ అందుబాటులో లేకపోవడంతో, ఆయన కమలాపురం నివాసానికి చేరుకున్న పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా బొకేలు, స్వీట్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తలకు, తనపై అభిమానంతో శుభాకాంక్షలు తెలిపిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు, ప్రజల క్షేమమే ధ్యేయంగా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని పేర్కొన్నారు, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని, రానున్న రోజుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పనిచేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## బధిరులలో మరింత ఆత్మవిశ్వాసం కల్పించాలి

### న్యాయవాది జింక విజయలక్ష్మి



వేంపల్లె, మేజర్‌న్యూస్: బధిరులలో మరింత ఆత్మవిశ్వాసం కల్పించేందుకు కృషి చేయాలని న్యాయవాది జింక విజయలక్ష్మి అన్నారు. ఆదివారం జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రొద్దుటూరు పట్టణంలోనీ మున్సిపల్ గ్రౌండ్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. అలాగే బధిరుల మహిళలకు ముగ్గుల పోటిలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శివచంద్రారెడ్డి భోజన సౌకర్యాన్ని అందించినట్లు వేంపల్లె భవిత దివ్యాంగుల కేంద్రం ఐఇఆర్టీ యశోద వెల్లడించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అసోసియేషన్ ఆఫ్ డెఫ్ అధ్యక్షుడు కిషోర్, మహిళా అధ్యక్షురాలు ధరణి కుమారి, నాగమణి, ఇర్ఫాన్, నారాయణ రెడ్డి, సంతో ష్, షాకీర్, భరత్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా కొనసాగుతున్న పోలీస్ స్పోర్ట్స్ మీట్



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : కడప జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు ప్రారంభమైన పోలీస్ క్రీడలు - 2025 ఆదివారం రెండవ రోజు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి. కబడ్డీ, వాలీబాల్, పుట్ బాల్, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ విభాగంలో పరుగుపందెం, హైజంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, క్రికెట్ తదితర క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.